www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

శుక్రవారం 21, మార్చి 2025 | సంపుటి : 15 | సంచిక : 151 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్

akshithanews | akshithatelugudaily




గతంలో కారుణ్య నియామకాలు చేపట్టలే

నిరుద్యోగుల ఉసురుతోనే బిఆర్ఎస్ ఓటమి

మిస్ వరల్డ్ పోటీలతో ప్రపంచ ఖ్యాతి

బిల్డ్ నౌ పోర్టల్ ఆవిష్కరణ

సీఎం రేవంత్ రెడ్డి

# 59 వేల ఉద్యోగాలిచ్చాం

సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో ఆయన పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్'ను ప్రారంభించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ...కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే నన్నారు. కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు.



వార్త 2లో

# దొర పాలనంటూ ద్వేషం నింపారు

2లో

- విషప్రచారంతోనే బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది
- అభివృద్ధి పనుల ముందు విషప్రచారమే గెలిచింది
- ప్రజల పక్షాన కొట్లాడుతున్న కార్యకర్తలు వీరులు
- సూర్యాపేట సభలో కేటీఆర్ ప్రసంగం



# బండికి భారీ ఊరట

జిహెచ్ఎంసి ఎన్నికల కేసు కొట్టివేత



వార్త 4లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

### హరీష్ రావు,మాజీ డిసిపి రాధాకిషన్ రావుల కేసు కొట్టివేత

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావు , మాజీ డీసీపీ రాధాకిషన్ రావులకు తెలం గాణ హైకోర్టులో ఊరట లభించింది. ఫోన్‌టాపి



ంగ్ కేసులో ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫోన్ టాపింగ్ కేసు నమోదు అయ్యింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ డీసీప రాధాకిషన్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఇప్పటికే వాదనలు ముగియగా.. ఈరోజు హైకోర్టు తీర్పు వెలువరించింది.



# చిరంజీవికి యూకె పార్లమెంట్ సన్మానం

వార్త 2లో

లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పుస్కారం అందచేత

చిరుకు తమ్ముడిగా పుట్టినందుకు గర్విస్తున్నా

అన్నయ్యకు అభినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్

## మిస్ వరల్డ్ 2025 పోటీలకు

# హైదరాబాద్ ఆతిథ్యం

- మే 7 నుండి 31వ తేదీ వరకు పోటీలు
- తెలంగాణ ఖ్యాతి..పర్యాటకానికి మహర్దశ
- ప్రీ ఈవెంట్ వేడుకల్లో మంత్రి జూపల్లి వెల్లడి



వార్త 4లో

# రానా, ప్రకాష్ రాజ్‌పై కేసు నమోదు..

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

: బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న ఇన్‌ఫ్లుయెన్సర్లపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. టాలీవుడ్ సహా బాలీవుడ్ నటీనటుల వరకు అంద రిపైనా చర్యలు తీసుకుంటున్నారు పోలీసులు. ఈ క్రమంలోనే బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న వారిపై వరుసగా కేసులు నమోదు చేస్తున్నారు. సైబ రాబాద్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో పలువురు బాలీవుడ్ నటులపై కేసులు నమోదు చేశారు. టాలీవుడ్‌కు సంబంధించి నటులు దగ్గుబాటి రానా, ప్రకాష్ రాజ్, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్‌త పాటు మరికొందరిపై పోలీసులు కేసులు నమోదు చేశారు.

వార్త 2లో

# బెట్టింగ్ యాప్స్‌లో టాలీవుడ్ ప్రముఖులపై కేసు నమోదు

బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ యాప్‌లను ప్రమోట్ చేసిన వారిలో ఉన్న ప్రముఖ నటీనటులపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు సహా మొత్తం 25 మంది ఈ జాబితాలో ఉన్నారు. సినీ ప్రముఖుల జాబితాలో రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్ ఉన్నారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు కాల్పుల మోత

పలువురు మావోలు మరణించినట్లు సమాచారం



వార్త 2లో

# చిరంజీవికి యూకె పార్లమెంట్ సన్మానం

## లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పుస్కారం అందచేత

## చిరుకు తమ్ముడిగా పుట్టినందుకు గర్విస్తున్నా

## అన్నయ్యకు అభినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రముఖ నటుడు చిరంజీవిని హౌస్ ఆఫ్ కామన్స్ యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ చిరంజీవికి ఈ గౌరవం దక్కింది. యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. పార్లమెంట్ సభ్యులు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ తదితరులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది.. చిరంజీవికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు, ఏయన్నార్ జాతీయ పురస్కారం, ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా)– 'అవుట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' గౌరవం దక్కిన సంగతి తెలిసిందే. 156 సినిమాలు, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో ప్రేక్షకులను విశేషంగా అలరించినందుకు ఆయన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు



దక్కించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు శత వసంతాల వేడుకల్లో భాగంగా ఆ అవార్డును స్వీకరించారు. గతేడాదే.. దేశంలో రెండో అత్యున్నతమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించిన విషయం తెలిసిందే. సినీ, సేవా రంగాల్లో విశేష కృషి చేసిన చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం అందించింది. చిరుకు ఈ పురస్కారం రావడంపై పవన్‌కల్యాణ్ ఆనందం వ్యక్తంచేశారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ పురస్కారం చిరంజీవి కీర్తిని మరింత పెంచిందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. సాధారణ మధ్యతరగతి ఎక్సైజ్ జ్ కానిస్టేబుల్ కుమారుడిగా జీవితం మొదలుపెట్టి.. స్వశక్తితో, కళామతల్లి దీవెనలతో మెగాస్టార్‌గా ఎదిగారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అభిమానులను అలరిస్తున్నారు. ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు ఎప్పుడూ గర్వంగా ఉంది. ఆయన్ని అన్నయ్యగా కంటే తండ్రి సమానుడిగా భావిస్తాను. నేను జీవితంలో ఏం చేయాలో తెలియక, అయోమయం లో ఉన్న పరిస్థితుల్లో నాకు మార్గం చూపించిన వ్యక్తి మా అన్నయ్య. నా జీవితానికి హీరో చిరంజీవి. తన సేవాగుణంతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. తాను ఎదగడమే కాకుండా తన కుటుంబంతో పాటు మరెంతోమంది ఎదుగుదలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సాయం చేశారు ప్రతిభ ఉంటే ఎవరైనా ఏ రంగంలోనైనా రాణించవచ్చు అనడానికి ఉదాహరణగా నిలిచారు. చిరంజీవి సమాజానికి అందించిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారం కూడా అందించింది. తనకు యూకే పార్లమెంట్ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించిన వార్త నాకెంతో సంతోషాన్ని కలిగించింది. ఈసందర్భంగా చిరంజీవికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకొని మా అందరికీ మార్గదర్శిగా ఉం డాలని కోరుకుంటు–న్నాను. ఆ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందుమిశ్రాకు ప్రత్యేక ధన్యవాదాలు' అని పవన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు కాల్పుల మోత

## పలువురు మావోలు మరణించినట్లు సమాచారం

**రాయపూర్ అక్షిత ప్రతినిధి :**


ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం మరోసారి కాల్పులతో దద్దరిల్లుతోంది. గురువారం బీజాపూర్–దంతెవాడ సరిహద్దులో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో పలువురు మావోయిస్టులు మృతి చెందారని సమాచారం. బీజాపూర్ – దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న దట్టమైన అడవుల్లో భద్రతా బలగాలు నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఇందులో భాగంగా జిల్లాల నుంచి సంయుక్త బలగాలు అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు– పోలీసులు వర్గాలు తెలిపాయి. బీజాపూర్ జిల్లాలోని గంగలూరు ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారని సమాచారం అందడంతో బలగాలను పంపినట్లు– ఎస్పీ జితేంద్రయాదవ్ వెల్లడించారు. ఇప్పటికీ కాల్పులు కొనసాగుతున్నాయని, భద్రతా సిబ్బంది వచ్చిన తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. మరోవైపు నారాయణపూర్ జిల్లాలో ఐఈడీ పేలడంతో సిబ్బందిలో ఒకరు గాయపడ్డారు.

# బెట్టింగ్ యాప్స్‌లో టాలీవుడ్ ప్రముఖులపై కేసు నమోదు

## రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్‌లపై కేసు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ యాప్‌లను ప్రమోట్ చేసిన వారిలో ఉన్న ప్రముఖ నటీనటులపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు సహా మొత్తం 25 మంది ఈ జాబితాలో ఉన్నారు. సినీ ప్రముఖుల జాబితాలో రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్ ఉన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లలో అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, వాసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్‌ఖాన్, విష్ణు ప్రియ, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, యాంకర్ శ్యామల, టేస్టీ తేజ, రీతూ చౌదరి, బండారు సుప్రీత ఉన్నారు. మియాపూర్ వాసి ప్రమోద్ శర్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దాదాపు 25 మందిపై



సైబారాబాద్‌కి చెందిన మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి యువతను చెడగొడుతున్నారని మియాపూర్‌కి చెందిన ప్రమోద్ శర్మ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ప్రమోషన్లను అరికట్టేందు కు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఫిర్యాదును స్వీకరించిన మియాపూర్ పోలీసులు.. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన ప్రముఖ తెలుగు నటులు రానా దగ్గుబాటితో పాటు మంచు లక్ష్మి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, ప్రణీత, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, అనన్య నాగళ్ల తదితరులపై కేసు నమోదు చేశారు.

# దొర పాలనంటూ ద్వేషం నింపారు

## విషప్రచారంతోనే బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది

## అభివృద్ధి పనుల ముందు విషప్రచారమే గెలిచింది

## ప్రజల పక్షాన కొట్లాడుతున్న కార్యకర్తలు వీరులు

## సూర్యాపేట సభలో కేటీఆర్ ప్రసంగం

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**






ఓ సింగర్ చెప్పినట్లుగా...అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మూడింటి వల్లే బీఆర్ఎస్ పార్టీ అనుకున్నన్ని సీట్లు సాధించలేకపోయిందని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సభలో కేటీ–ఆర్ పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు– ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో అంటే.. ఆయన ఇలా సమాధానం చెప్పారు. అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు కట్టుకున్నాడని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు– ఇవాళ కొంత మంది నాయకులు కొత్త అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు. మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు.. దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నిండే విధంగా అగ్ర నాయకత్వంపై ప్రచారం చేశారు. ఇక ఆశ.. కేసీఆర్ పదివేలు ఇస్తుండు.. నేను పదిహేను వేలు వేస్తా.. ఇద్దరికీ పెన్షన్లు ఇస్తా అని ఆశ పెట్టిండు. ఎతుల వెంకట్ రెడ్డి, కోతుల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టి మోసం చేశారు. కాంగ్రెసోడు, బీజేపోడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు. మెడికల్ కాలేజీ, ఎస్పీ ఆఫీసు గురించి మాట్లాడలేదు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. టీఆర్ఎస్ సంపద పెరగొద్దు.. కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టని తిట్లు– తిట్టి విషప్రచారం చేసి అధికారంలోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలుడదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటింది మొదట ఎన్టీఆర్.. ఆ తరువాత కేసీఆర్ అని తెలిపారు. గులాబీ జెండా లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీగా కూడా సమర్ధవంతంగా నిలబడింది.. విజయవంతంగా ఉద్యమం, సమర్ధవంతమైన పాలన అందించింది బీఆర్ఎస్ పార్టీ.. తమ పాలన తెలంగాణ రాష్ట్రానికి అవసరం.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ పని అయిపోయిందని మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. అయితే, బీఆర్ఎస్ పార్టీకి పోయింది అధికారమే.. ప్రజల అభిమానం కాదు అని కేటీ–ఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణకు ఏనాటికైనా శత్రువే.. బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ రేవంత్ పై ఈగ వాలకుండా కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. బండెనక బండి కట్టి.. ఏప్రిల్ 27న వరంగల్ సభకు ప్రజలు కదిలి రావాలి.. అసెంబ్లీ లో జగదీష్ రెడ్డి మంట్లడిందాంట్లో తప్పులేదు.. స్పీకర్ కు కులం ఆపాదించడం దురదృష్టకరం.. గడ్డం ప్రసాద్ స్పీకర్ కావాలని బీఆర్ఎస్ పోటీ కూడా పెట్టలేదు.. అసెంబ్లీనీ గాంధీభవన్ తో పోల్చిన ఎంఐఎంపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ కు లేదు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను, జగదీశ్ రెడ్డి పదేండ్లు మంత్రిగా పని చేశాం. ఇక్కడున్న వారిలో చాలా మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు.. ఇలా రకరకాల పదవులు వచ్చాయి. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతున్నది మన కోసం కాదు.. ప్రజల కోసం. టీ–ఆర్ఎస్ పుట్టు–క చరిత్రలో అనివార్య పరిస్థితిలో వచ్చింది. ఇవాళ కూడా బీఆర్ఎస్ అధికారం కోరుకోవడం.. తెలంగాణకు చారిత్రక అవసరం. కర్కశ కాంగ్రెస్ పాలన పీడ వదిలించుకోవాలంటే గులాబీ జెండాతోని అయితదని ప్రజలు గుర్తించారని కేటీ–ఆర్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్క సూర్యాపేట గెలిచింది. పార్లమెంట్‌లో ఓడిపోయాం. చాలా మంది అన్నారు అయిపోయింది వీళ్ల పని అని. పార్టీ మూతపడుతది అని మాట్లాడారు. ఒక ఫినిక్స్ పక్షిలాగా ఆకాశాన్ని అందుకునే విధంగా అద్భుతంగా తన పోరాట పటిమతో ముందుకు సాగుతదో.. అదే విధంగా ఇవాళ కదం తొక్కి అటు– కాంగ్రెస్‌కు, ఇటు– బీజేపీకి కాళరాత్రులు చూపెడుతున్న మీ అందరికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాం. మేం ఒక్క నిరసనకు పిలుపునిస్తే కేసులు పెట్టినా భయపడకుండా పోరాడుతున్న మీ అందరికీ హృదయపూర్వకంగా మనస్కారం చేస్తున్నా. మీరు గొప్ప పోరాటం చేస్తున్నారు అని కేటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. సమావేశంలో జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 59 వేల ఉద్యోగాలిచ్చాం

## గతంలో కారుణ్య నియామకాలు చేపట్టలే

## నిరుద్యోగుల ఉసురుతోనే బిఆర్ఎస్ ఓటమి

## మిస్ వరల్డ్ పోటీలతో ప్రపంచ ఖ్యాతి

## బిల్డ్ నౌ పోర్టల్ ఆవిష్కరణ

## సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో ఆయన పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్'ను ప్రారంభించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ...కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు. జాబ్ క్యాలెండర్‌తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందే. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదు. పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చాం అని వివరించారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే భారాస ఓడిపోయింది. మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు భారాసను ఓడించారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు భారాసకు లేదన్నారు. నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదే సందర్భంలో విపక్షాల విమర్శలపై ధీటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, సీఎంపై ప్రజలు కోపంతో ఉన్నారని ప్రతిపక్షాలు చేస్తోన్న విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. నా మీద వ్యతిరేకత, కోపం ఉందని కొందరు అంటున్నారు.. రైతు రుణ మాఫీ చేసినందుకు నాపై కోపంగా ఉన్నారా..? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు కోపంగా ఉన్నారా..? మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రయత్నం చేస్తున్నందుకు కోపంగా ఉన్నారా..? 59 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినందుకు నాపై కోపంగా ఉన్నారా..? దేనికి ప్రజలు నాపై కోపంగా ఉంటారంటూ ప్రతిపక్షాలపై మండిపడ్డారు. అలాగే.. రేవంత్ రెడ్డికి పాలన మీద పట్టు రాలేదంటూ వస్తోన్న విమర్శలపైన ఆయన స్పందించారు. రేవంత్ రెడ్డికి పాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. రాజయ్యను కారణం లేకుండా మంత్రి పదవి నుంచి తొలగిస్తే పట్టు వచ్చినట్టా..? సచివాలయానికి రోజు వెళ్లకపోతే పట్టు–వచ్చినట్టా అని ప్రశ్నించారు. ఏమి తెలియకుండానే ఈ స్థాయికి వచ్చానంటారా..? నల్లమల్ల నుంచి వచ్చా.. మానవ మృగాలు ఎలా ఉంటాయో నాకు తెలియదా అని హాట్ కామెంట్స్ చేశారు. కాకపోతే సీఎం అనేటోడికి విజ్ఞత ఉండాలని.. అందుకే నేను విజ్ఞతతో ప్రవర్తిస్తున్నానని అన్నారు. అందుకే ఇవాళ సామాన్యుడు కూడా సెక్రటేరియట్‌కు వస్తున్నారన్నారు. నేను ఆదేశాలు ఇస్తే కేటీఆర్ ఈపులు పగొలగొట్టరా..? కోదండరామ్ ఇంటి తలుపులు పగలగొట్టినోళ్లు కేటీఆర్ ఇంటి తలుపులు పగలకొట్టడం ఎంతసేపు.. వాళ్లలాగే మేం అణిచివేయాలనుకుంటే ఎంతసేపు అని హాట్ కామెంట్స్ చేశారు. ఇకపోతే టిటిడి వ్యవహారంపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. వారికి టిటిడి ఉంటే మనకు వైటిడి, భద్రాద్రి ఉందన్నారు. వాళ్లను బతిలాడి దర్శనం కోసం పాకులాడాలా అని అన్నారు. మకు ఇక్కడ శివాలయాలు తక్కువా అని అన్నారు. మిస్ ఇండియా పోటీలు నిర్వహిస్తే కెటిఆర్‌కు వచ్చిన నొప్పేందని అన్నారు. ఫార్ములా కేసులో కోట్లు కొల్లగొట్టిన నీకు నాపై మాట్లాడే అర్హత లేదన్నారు. మిస్ ఇండియా పోటీలతో 3వేల ఛానల్స్ వస్తున్నాయని, ఫుడ్ ఇండస్ట్రీకి పెద్ద పండగని అన్నారు.

# ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుని ప్రజల నుండి డేగళ్ళ దోచుకుంటున్న నకిరేకల్ క్యాబ్ డ్రైవర్లు





## పట్టించుకోని ఆర్టీపే అధికారులు

నకరేకల్ అక్షిత ప్రతినిధి

రాష్ట్రంలో ఫ్రీ బస్సు ప్రకటించడం వల్ల మహిళల తో నిత్యం ఆర్టీసీ బస్సులు రద్దీగా మారడంతో పురుషులు టికెట్ తీసుకున్నా సీట్లు దొరక్క ఇబ్బంది పడటం గమనించిన క్యాబ్ డ్రైవర్ లు నకరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ లో కొంతమంది క్యాబ్ నడిపించు కొనుటకు ఒక అడ్డాగా ఏర్పాటు చేసుకొని పట్టణంలో నీ మెయిన్ సెంటర్ నిరంతరం జనాలతో రద్దీగా ఉండే ప్రాంతంలో వారు మాత్రం క్యాబ్ ను ఇటు అటు రౌండ్లు తిప్పుతూ ఎటు జరపకుండా రోడ్డుపై ఆపి జనాలతో బేర సారాలు ఆడుతూ హైదరాబాద్ కు వెళ్లాలంటే భయపడే పరిస్థితి నెలకొంటుంది ఏదో పండగ వచ్చిందంటే, స్కూళ్లకు,కాలేజీలకు సెలవులు ప్రకటించారంటే ఒక్కసారిగా క్యాబ్ రేట్లకు రెక్కలొచినట్లుగా అమాంతం 250 రూపాయల నుండి 350 వరకు ముక్కు పిండి వసూల్ చేస్తారు ఒక్కో క్యాబ్ లో ఏడు మంది ప్రయాణికులతో వెళ్ళాలి కానీ అతి ఆశతో పది మందిని ఎక్కించుకొని ప్రయాణికులకు కనీసం ఏసీ కూడా వేయకుండా వత్తిడి తో ఇబ్బంది పడుతున్న మరో సీరియల్ కొరకు అతి వేగంగా వస్తారు ఇంత జరుగుతున్నా ఆర్టీఏ అధికారులు సిబ్బంది పట్టించుకోకుండా చోద్యం చూసి చూడనట్లుగా గాలికొదిలేస్తున్నారు ఇప్పటికైనా ఆర్టీఏ అధికారులు స్పందించి క్యాబ్ ల పై చర్యలు తీసుకొని కనీస ధరను నిర్ణయించాలని విజ్ఞప్తి చేస్తున్న ప్రయాణికులు

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్య ధోరణికి విద్యుత్ షాక్ తో నిండు ప్రాణం బలి

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..



విద్యుత్ షాక్ తో ఒక కార్మికుడు మృతి చెందిన సంఘటన కొండాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొండాపూర్ లోని శ్రీరాంనగర్ ఏ బ్లాక్ లో పనిచేస్తున్న సమయంలో రామకృష్ణ(35) సంవత్సరాలు రాజమండ్రి ఆంధ్రప్రదేశ్ ప్రయివేటు కాంట్రాక్టర్ తో కూలి ఈ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. రఘుబాబు అనే కాంట్రాక్టర్ ద్వారా కరెంటు స్తంభాలు ఎత్తడం గత కొద్ది రోజులుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ముందస్తు కరెంటు శాఖ అధికారుల నుండి పర్మిషన్ తీసుకోకుండా పనులు కొనసాగించడంతో స్తంభం ఎత్తే క్రమంలో ఒక్కసారిగా షాక్ కొట్టడంతో ఒక వ్యక్తి మరణించగా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తి రాంబాబు కొండాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయంలో ఎలక్ట్రిసిటీ అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం లేకుండా విద్యుత్ వైర్లు లాగడం తదితర పనులు పూర్తిగా నిషిద్ధం ఇలాంటి పనులు కొనసాగించడంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుందని కేవలం కొంతమంది అవినీతి అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ఇలాంటి అనధికారిక పనులు చేపడుతున్న సమయంలో ప్రమాదానికి గురై అమాయక కార్మికులు చెందుతున్నారు. ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా పనులు చేసిన వ్యక్తులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటే తప్ప ఇలాంటి ఘటనలు ఆగే పరిస్థితి లేదని స్థానికులు తెలిపారు. అలాగే శ్రీరామ్ నగర్ ఏ.బి.సి బ్లాక్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ప్రెసిడెంటు లు కాలనీలో పరిమితికి మించిన అదనపు ఫ్లోర్ లు వేస్తూ హాస్టల్ లకి అద్దెలకిచ్చి అధిక అద్దెలకి ఆశపడి కాలనీలో అసాంఘిక కార్యకలాపాలకి కారణం అవుతున్నారు అని డిప్యూటీ కమిషనర్ కి లిఖిత పూర్వకంగా కంప్లయింట్ ఇవ్వడం జరిగింది అని, నీటి కొరత, పరిమితికి మించిన ఫ్లోర్ లు ఉండడం వలన డ్రైనేజ్ పొంగిపోర్లడం, ద్విచక్ర వాహనదారులు పార్కింగ్ రోడ్లపైనే పెట్టడం వలన రాకపోకల కి అంతరాయం యువత అర్ధరాత్రి వరకు మద్యం, మత్తు పదార్థాల కి అలవాటు పడి, దొంగతనాలకి పాల్పడ్డ ఉదంతాలు ఎన్నో జరిగాయి అని ఈ సంధర్భంగా తెలియ జేశారు. జి.హెచ్.ఎం.సి అధికారులు నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని గతంలో ఎన్నో ధర్నాలు, నిరసన ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని ఇప్పటికైనా సంభందిత అధికారులు బాధ్యతా యుతంగా వ్యవహరించి అక్రమార్కుల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# టెన్త్ విద్యార్థులు భయం వీడి పరీక్షలు రాయాలి -

### విద్యా హై స్కూల్ కరస్పాండెంట్ త్రిమూర్తులు ,

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:



టెన్త్ విద్యార్థులు భయం వీడి పరీక్షలు బాగా రాయాలనీ విద్యా హై స్కూల్ ప్రిన్సిపాల్ త్రిమూర్తులు అన్నారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోనీ అంజయ్య నగర్ లో గల విద్యా హై స్కూల్ కరస్పాండెంట్ మాట్లాడుతూ సంవత్సరం పొడువునా చదివిన విద్యార్థులు చాలా మంది ఎగ్జామ్స్ అనగానే ఒక విధమైన భయానికి లోనవుతారని, తాము నేర్చుకున్న ఆన్సర్లు వస్తాయో రావో అనే సందేహాలతో నేర్చుకున్నవి కూడా మర్చిపోయే ప్రమాదం ఉందన్నారు. ఎలాంటి భయం కానీ తొందరపాటు కానీ పడకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరు కావాలని ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నత చదువులు చదువుకోవడానికి ఇది తొలి మెట్టు అని, ఏ రంగం ఎంచుకోవాలన్నా టెన్త్ చాలా కీలమైందని, కాబట్టి బాగా చదుకోని, అన్ని రకాలుగా ప్రిపేర్ అవ్వాలని సూచించారు. విద్యార్థులదరు మంచి మార్కులు సాధించాలని, అందుకు వారందరికీ ఆల్ ద బెస్ట్ అని అయన తెలిపారు.

# ప్రజా పాలనకు నిలువుటద్ధం రాష్ట్ర బడ్జెట్

### సమాతూకంగా అభివృద్ధి, సంక్షేమం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:

తెలంగాణ అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధిని సంక్షేమాన్ని సమతుల్యం చేస్తూ అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజా పాలనకు నిలువుటద్ధంలా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం రోజున ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ అనేక సవాళ్ళను ఎదురుకుంటూ ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేసేలా 3,04,965 కోట్లతో బడ్జెట్ రూపొందించారని అన్నారు. రైతులకు మహిళలకు లబ్ది చేకూర్చే విధంగా యువతకు స్వయం ఉపాధి కల్పించేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని అన్నారు. ఆరు గ్యారంటీలు, సంక్షేమ పథకాలకు లక్ష కోట్లకు పైన కేటాయించారని ఎస్సీ సంక్షేమం గ్రామీణభివృద్ధికి పెద్దపీట వేస్తూ వ్యవసాయం, పంచాయతీ రాజ్ శాఖకు, విద్యా నీటి పారుదల శాఖలకు భారీగా నిధులు కేటాయించారని అన్నారు. ముఖ్యంగా దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని భావించి యువతపై ప్రత్యేక ద్రుష్టి సారించి ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ యువతకు ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాసం పథకంకు



అధిక నిధులు కేటాయించారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు దళిత బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి మార్గ నిర్దేశనం చేసేలా ఈ బడ్జెట్ ఉందని అభివృద్ధి కొరకు అధిక నిధులు కేటాయించడం వల్ల ఈ బడ్జెట్ రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేస్తుందని అన్నారు.

# మామిడి పండ్ల మార్కెట్ ప్రారంభించిన మంత్రి సురేఖ





వరంగల్, అక్షిత బ్యూరో

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ముసలమ్మ కుంట ప్రాంతంలో నూతన ఏర్పాటుచేసిన మామిడిపండ్ల మార్కెట్ ను గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు,వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లతో కలసి ప్రారంభించిన రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ కార్యక్రమం లో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, మార్కెటింగ్ శాఖ జెడి శ్రీనివాస్, డిడి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సురేఖ, జిల్లా హార్టికల్చర్ అధికారి సంగీత లక్ష్మీ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఫ్రూట్ మర్చంట్ అధ్యక్షులు వెల్ది సాంబయ్య, ప్రజా ప్రతినిధులు, ట్రేడర్స్, రైతులు పాల్గొన్నారు.

# కులగణన విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్న మియాపూర్ డివిజన్ నాయకులు...

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

బీసీ రిజర్వేషన్లో తెలంగాణ దేశానికే ఆదర్శం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చరిత్రాత్మకం, సువర్ణాక్షరాలతో లిఖించాల్సినరోజుఅని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆనందోత్సవాల మధ్య శేరిలింగంపల్లినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ తో మియాపూర్ డివిజన్ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. దేశంలోనే తొలిసారిగా కుల గణన నిర్వహించి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు.

ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జెనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్, బాలు మహేంద్ర, కె. రాంబాబు, సురేష్ యాదవ్, నవీన్ నేత, వివిధ కాలనిలకు చెందిన నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్ధి దారులకు అందించిన మంత్రి సురేఖ

వరంగల్, అక్షిత బ్యూరో:



వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఉన్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు వరంగల్ తూర్పు శాసనసభ్యురాలు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ స్థానిక కార్పొరేటర్లు బసవరాజు కుమారస్వామి చింతాకుల అనిల్ కావటి కవిత శాసనసభ్యులు కేఆర్ నాగరాజు నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్ తాసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ తో కలిసి చెక్కులను లబ్ధిదారులకు అందించారు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సహాయం పెళ్ళింట అమ్మాయివారికి వారి తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగకరమవుతుందని దీనితో పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లు చేసేందుకు తల్లిదండ్రులకు భారం తగ్గుతుందని రాష్ట్ర మంత్రి అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల శ్రేయస్సుకు పథకాలు రూపొందించి వాటి అమలుకు ముందుకు సాగుతుం దని వాటి అమలులో భాగంగా బడ్జెట్ను రూపొందించి ప్రాధాన్యత క్రమంలో ముందుకు సాగుతుందని అన్నారు.

# జాతీయ యాదవ హక్కుల పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా రామకృష్ణ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక



## హర్షం వ్యక్తం చేసిన ఇబ్రహీంపట్నం జర్నలిస్టులు

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:

జాతీయ యాదవ హక్కుల పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర మీడియా అధ్యక్షులుగా నియమితులైన సీనియర్ జర్నలిస్టు చీమల రామకృష్ణ యాదవ్ ను గురువారం రోజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ జర్నలిస్ట్ అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ ఆధ్వర్యంలో సన్మానించిన ఇబ్రహీంపట్నం సీనియర్ జర్నలిస్టుల బృందం, ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని సీతారాంపేట జర్నలిస్టు కాలనీలో సీనియర్ జర్నలిస్టులు తోటి జర్నలిస్టు కు రాష్ట్ర అధ్యక్షుడు పదవి రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ, రామకృష్ణ యాదవును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ గత నాలుగు శతాబ్దాల నుండి జర్నలిస్టు వృత్తిలో ఉండి, సమాజానికి ఎనలేని సేవ అందించిన చీమల రామకృష్ణ యాదవ్ కి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా చీమల రామకృష్ణ యాదవ్ అంచలంచెలుగా ఎదిగి, రాష్ట్రస్థాయికి ఎదిగినందుకు తోటి జర్నలిస్టులము సంతోషపడుతున్నామని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా చీమల రామకృష్ణ యాదవ్ తోటి జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలు ఉన్న బాధ్యత తీసుకొని సమస్యలను పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ యాదవుల హక్కుల గురించి, పోరాడుతామని, రాష్ట్ర వ్యాప్తంగా, పలు ప్రాంతాల్లో యాదవులు వెనుకబడి ఉన్నారని, విద్యా రిజర్వేషన్ పరంగా, ప్రభుత్వం చొరవ తీసుకొని, ప్రత్యేక యాదవ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నాలుగు దశాబ్దాల కాలం పాటు జర్నలిస్టుగా పనిచేసిన రామకృష్ణ యాదవ్ కు ఉన్న అనుభవం మేరకు ప్రతి సమస్య పైన, అవగాహన ఉందని, సమస్యలపై కూడా తనకున్న అనుబంధం జోడించి, రాష్ట్రవ్యాప్తంగా యాదవులను ఒక తాటిపై నడిపించడానికి ,నా వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు, అలాగే ఈ అవకాశం కల్పించిన జాతీయ యాదవ్ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టుకులకు అరుదైన గౌరవం దక్కిందని, అభిప్రాయపడ్డారు. యాదవ సామాజిక వర్గంలో చెందిన రామకృష్ణ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఊరి బడిని కాపాడుకుందాం

## సంపాదకీయం...

**ప్రభుత్వాలు మారినప్పుడల్లా విద్యా రంగంలో సంస్కరణలు ప్రవేశ పెట్టడం సర్వసాధారణం అయింది. ముందు క్లస్టర్ పాఠశాల వ్యవస్థను తెచ్చారు. మొత్తం ప్రాథమికోన్నత పాఠశాలలను మూసివేసేందుకు ప్రయత్నం చేశారు. 2017లో విద్యారంగంలోకి వ్యాపార రంగంలో ఉన్న ఎఫ్.ఐ.సి.సి.ఐ అనే సంస్థను ప్రవేశ పెట్టడానికి కూడా ప్రయత్నించారు. ఈ నేపథ్యంలోనే 2020లో కరోనా వచ్చింది. ఈ కాలంలోనే కనీసం చర్చ లేకుండానే కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా జాతీయ విద్యావిధానం-2020 ప్రవేశపెట్టింది.5,8 తరగతిలో పరీక్షలు, వృత్తి విద్యా కోర్సులు, ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రోత్సాహం, నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్సు ఇవన్నీ ముందుకు వచ్చాయి. దీన్ని అమలు చేయడానికి చాలా రాష్ట్రాలు తటపటాయిస్తుండగా వైసిపి ప్రభుత్వం ఈ సంస్కరణ అమలు చేస్తూనే, ప్రపంచ బ్యాంక్ నుంచి రూ.1876 కోట్లు అప్పు తెచ్చుకుని 'సాల్ట్' పథకాన్ని ముందుకు తెచ్చింది. సర్క్యులర్ 172ని విడుదల చేసింది. దానికి కొనసాగింపుగా జీవో 117 విడుదల చేసింది.**



ఇక సంస్కరణలు వేగవంతంగా ముందుకు పోయాయి. అంతర్జాతీయ విద్యార్థిగా తయారు చేయడం మా లక్ష్యమని ఒక మంచి స్లోగన్ ముందుకు తీసుకొచ్చారు. ఏ ఒక్క బడి మూసేయం, ఒక్క ఉపాధ్యాయుడిని తగ్గించం అనే మరొక క్యాచీ స్లోగన్ విద్యారంగం మీదకి వదిలారు. జీవో 117 వల్ల విద్యా వ్యవస్థ విచ్ఛిన్నమవుతుందని ఉపాధ్యాయ సంఘాలు, ఎమ్మెల్సీలు, విద్యా ప్రముఖులు మొత్తుకున్నా ఇది మా పాలసీ అనే పేరుతో అత్యంత దుర్మార్గంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్ళింది. దీన్ని రద్దు చేయాలని పెద్ద ఎత్తున పోరాటాలు జరిగాయి.2024 ఎన్నికల్లో జీవో 117ని రద్దు చేస్తానని చెప్పిన తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చింది. ఇప్పటికీ జీవో నెంబర్ 117ని రద్దు చేస్తామని చెబుతూనే ఆ 117 ఆధారంగా మళ్ళీ సంస్కరణలను ప్రవేశపెట్టే ప్రయత్నం చేస్తున్నది.

### ప్రభుత్వ బడుల్లో తగ్గుతున్న విద్యార్థులు

2018-19 విద్యా సంవత్సరంలో 39,29,019 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. 2021-22లో 44,29,569 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో ్లఉన్నారు (ఇది కరోనా కాలం). 2025-26లో 33,62,093 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. గత 5 సంవత్సరాలలో 10,49,596 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను వదిలి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళినట్లుగా గణాంకాలు చెబుతున్నాయి.ప్రైవేటు పాఠశాలల్లో ఈ సంవత్సరం 34,02,049 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 49 శాతం మంది మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో ఉంటే, 51 శాతం మంది ప్రైవేటు పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంస్కరణల వల్ల 3,4,5 తరగతుల విద్యార్థులకు సబ్జెక్టు బోధన చేస్తామని చెప్పి హైస్కూల్‌కు తరలించారు. కొద్దిమంది ప్రభుత్వ హైస్కూల్‌కి వెళితే, కొద్ది మంది ప్రైవేట్‌కి వెళ్ళిపోయారు. ఇప్పుడు మరలా హైస్కూల్ కంటే మోడల్ ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులుంటే నాణ్యమైన విద్య వస్తుందని చెప్తున్నారు. ఇప్పటికే హైస్కూళ్ళలో ఉన్న 3,4,5 తరగతి పిల్లలను తిరిగి మోడల్ ప్రాథమిక పాఠశాలలకు తరలిస్తామని చెబుతున్నారు. హైస్కూల్‌లో ఉన్న 3,4,5 తరగతి పిల్లలు ఎంతమంది తిరిగి మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో చేరతారో చెప్పలేం. ఈ సంస్కరణలు ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచలేకపోయాయి.

### పాఠశాలల భవితవ్యం!

ప్రస్తుతం ప్రపంచ బ్యాంకు సంస్కరణలు, స్కీములు, జీవోల ఫలితంగా 34 వేలకు పైగా ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో 12,512 ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారిపోయాయి. 10 లోపు రోల్ ఉన్న పాఠశాలలు 5495. 11-20 లోపు రోల్ ఉన్న పాఠశాలలు 14,570 అంటే 20 లోపు ఉన్న ప్రాథమిక పాఠశాలలు 20,065. ఈ ప్రాథమిక పాఠశాలలు భవిష్యత్తులో బతుకుతాయా అనేది ప్రశ్నార్థకంగా మారింది. 3206 పైగా ప్రాథమికోన్నత పాఠశాలల పరిస్థితి ఏమిటో స్పష్టత లేదు. దీనిలో చదివే విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారబోతున్నది. 502 ఉన్నత పాఠశాలల్లో ప్లస్ టూ పాఠశాలలను ప్రవేశ పెట్టారు. వీటి భవిష్యత్‌పై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడంలేదు.

### ఉపాధ్యాయుల పరిస్థితి

రాష్ట్రంలో 27,409 ఉపాధ్యాయ ఖాళీలున్నట్లు తెలుస్తున్నది. జీవో నెం 117 రద్దు వల్ల ఉపాధ్యాయ పోస్టులు చాలా మిగులుగా అవుతాయి. 16 వేల పోస్టులకు డిఎస్‌సి వేస్తామని ప్రభుత్వం చెబుతున్నది. కొన్ని జిల్లాల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. ప్రత్యేకించి మున్సిపల్ పాఠశాలల్లో సబ్జెక్టుకు తగిన ఉపాధ్యాయులు లేరు. ఎయిడెడ్ పాఠశాలల్లో కూడా ఇదే పరిస్థితి. చాలా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. కొన్ని చోట్ల విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. ఎక్కడైతే ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో మమేకమై విద్య అందించడానికి కృషి చేస్తున్నారో అక్కడ రోల్ పెరుగుతుందని తెలుస్తుంది.ఇక్కడ ఉపాధ్యాయుల్లో ఉన్న లోపాలను కూడా మనం సరి చేసుకోవాల్సిన అవసరం ఉంది. పిల్లలు బడిలో ఉంటేనే ఉపాధ్యాయులకు జీతాలు భద్రత ఉంటుంది. సంస్కరణలు ఉపాధ్యాయులను, పాఠశాలలను రక్షించుకునే వైపు కాకుండా వ్యక్తిగత డిమాండ్ చుట్టూ ఆలోచించే వైపు పరుగులు తీయిస్తున్నాయి. ప్రభుత్వం ఉపాధ్యాయుల బోధనా శక్తి సామర్థ్యాలను బోధనేతర కార్యక్రమాలకు వినియోగించు కుంటున్నది. రకారకాల ట్రైనింగ్‌లు, రిపోర్టులు, పర్యవేక్షణలు, ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయడం ముందుకు వచ్చాయి. నాలుగక్షరాలు చెప్పారా లేదా అని పర్యవేక్షణ చేసే వాళ్ళ కంటే%౯%ఆ 42 రిపోర్టులు ఎందుకు పంపలేదు. ఎప్పుడు పంపిస్తారు? అని అడగడంగా విద్య మారిపోయింది.

### పెరగని సామర్థ్యాలు

ఈ సంస్కరణలు విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచాయా, తగ్గించాయా పరిశీలిస్తే%౯% అసర్ లాంటి సర్వేలు చెబుతున్న దాని ప్రకారం 3వ తరగతి విద్యార్థులు 2వ తరగతి స్థాయి పుస్తకాలు 83.3 శాతం మంది చదవలేక పోతున్నారు. ఐదవ తరగతి విద్యార్థులలో రెండో తరగతి స్థాయి పుస్తకాలు 62.5 శాతం మంది చదవలేక పోతున్నారు. ఎనిమిదవ తరగతి విద్యార్థుల్లో రెండవ తరగతి స్థాయి పుస్తకాలు 47 శాతం మంది చదవలేకపోతున్నారు. 8వ తరగతి చదివే విద్యార్థుల్లో 54.8 శాతం మంది భాగాహారం చేయలేకపోతున్నారు. సంస్కరణలు విద్యార్థుల సామర్థ్యాలను పెంచలేకపోయాయి.

### విద్యారంగానికి బడ్జెట్

విద్యా రంగానికి కేంద్ర ప్రభుత్వం జిడిపిలో ఆరు శాతం నిధులు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం 30 శాతం నిధులు కేటాయించాలని కొఠారి కమిషన్ చెప్పింది.

# బండికి భారీ ఊరట

## జిహెచ్‌ఎంసి ఎన్నికల కేసు కొట్టివేత

**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :**

: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గత జీహెచ్‌ఎంసీ ఎన్నికల ప్రచార సమయంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారనే ఆరోపణలపై సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయనపై ఛార్జ్‌షీట్ కూడా దాఖలైంది. అయితే, తగిన ఆధారాల్లేవన్న కారణంతో హైకోర్టు ఈ కేసును కొట్టివేసింది. జీహెచ్‌ఎంసీ ఎన్నికల సందర్భంగా బీజేపీ నాయకుడు బండి సంజయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని కొందరు వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో స్పందించిన సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి, విచారణ అనంతరం ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. బండి సంజయ్‌పై నమోదైన కేసు హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా బండి సంజయ్ తరఫున న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. బండి సంజయ్ మత విద్వేషాలను రెచ్చగొట్టారని నిరూపించే ఆధారాలు లేవని న్యాయవాది వాదించారు. ఆధారాలు లేకుండా రాజకీయం చేయడానికి కేసు నమోదయ్యిందని కోర్టుకు వివరించారు. కేవలం రాజకీయ కారణాల రీత్యా ఈ కేసును పెట్టారని, న్యాయపరంగా దీని ఆధారభూతతను పరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ వాదనలను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి, బండి సంజయ్‌పై నమోదు చేసిన కేసులో తగిన ఆధారాలు లేవని తేల్చారు. ఎలాంటి నేరపూరిత ప్రకటనలు లేకుండా కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది.అన్ని వాదనలు పరిశీలించిన తర్వాత, బండి సంజయ్‌పై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. తగిన ఆధారాల్లేకుండా నేరపూరిత ఉద్దేశంతో కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పుపై బండి సంజయ్ అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాజకీయ కక్ష సాధింపుకు నిదర్శనమని, న్యాయం గెలిచిందని బీజేపీ నేతలు పేర్కొన్నారు.

# తలకొండపల్లిలో కీ,,శే,, రాజు మంతపురం రాము జ్ఞాపకార్థంగా చలి వేంద్రం ప్రారంభం

**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి :**

తలకొండపల్లి మండల పరిధిలో కీర్తిశేషులు రాజు, మంతపురం రాము జ్ఞాపకార్థంగా కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు తిరుమని రవి గౌడ్, కండె జగతయ్య గుప్తా, బీజేపీ రాష్ట్ర నాయకులు శేఖర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు సుదర్శన్ ముదిరాజ్, పోతుగంటి మహేష్ శాంతకుమారి యాదయ్య, పద్మ వెంకటేష్,నూకం రమేష్ ఇసారి నరేష్,గిరి, ప్రసాద్, నర్సింహా, చెన్నయ్య, చంద్రయ్య, మంగలి పర్వతాలు,పద్మ రాము, మార్చ శివ, ప్రవీణ్, మల్లేష్ పాల్గొన్నారు.



# మిస్ వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యం

**మే 7 నుండి 31వ తేదీ వరకు పోటీలు**

**తెలంగాణ ఖ్యాతి..**

**పర్యాటకానికి మహర్దశ**

**ప్రీ ఈవెంట్ వేడుకల్లో**

**మంత్రి జూపల్లి వెల్లడి**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ మిస్ వరల్డ్ 2025 పోటీలకు ఆతిథ్యమిచ్చేందుకు సిద్ధమవుతోంది. మే 7 నుండి 31వ తేదీ వరకు జరగనున్న ఈ అంతర్జాతీయ అందాల పోటీల్లో సుమారు 140 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొనబోతున్నారు. తెలంగాణను అంతర్జాతీ యంగా గుర్తింపును తెచ్చే ఈ వేదిక, రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయనుంది. ఈ పోటీల సందర్భంగా, మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే అందాల భామలు మే నెలలో తెలంగాణలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించనున్నారు. తెలంగాణ సంస్కృతి, వారసత్వ సంపద, అభివృద్ధిని వీరు ప్రపంచానికి తెలియజేయనున్నారు. మిస్ వరల్డ్ పోటీలపై మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ పోటీని హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు.ఈక్రమంలో బేగంపేట్ టూరిజం ప్లాజాలో గురువారం మిస్ వరల్డ్ పోటీలకు చెందిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, టీ-జీటీడీసీ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, టూరిజం సెక్రటరీ స్మితా సబర్వాల్, మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ జూలియా మోర్లీ, 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి అందాల భామలు వస్తారని తెలిపారు. ఇది మహిళా సాధికారతకు అద్దం పట్టే సంబరాలు అని, ప్రపంచ దేశాల నుంచి రాబోయే అతిథులకు తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేందుకు ఇదొక గొప్ప అవకాశం అని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ఇప్పటికే ధనిక నగరాల్లో ఒకటిగా పేరు తెచ్చుకుంది, ఈ పోటీలతో అంతర్జాతీయంగా మరింత గుర్తింపు పెరుగుతుందని అన్నారు. తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ప్రపంచ వేదికపై తక్కువగా ప్రాచుర్యం పొందింది. కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్‌తో మిస్ వరల్డ్ 2025 పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు అవకాశం లభించింది. ఇది రాష్ట్రం యొక్క బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు సహాయపడనుంది. కొంతమంది ఈ ఈవెంట్‌ను రాజకీయ కోణంలో చూస్తున్నా, ఇలాంటి అంతర్జాతీయ వేడుకలు రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు, తెలంగాణ సంపదను ప్రపంచానికి పరిచయం చేయడానికి ఉపయోగపడతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ పోటీల్లో పాల్గొనే వారితో పాటు వేలాది మంది దేశ విదేశాలకు చెందిన వారు తెలంగాణకు వస్తారని అన్నారు. ఈ వేదిక వల్ల నిరంతరంగా పర్యాటక రంగానికి సంబంధించి రాబడి పెరుగుతుందని తెలిపారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించగలమని అన్నారు. మిస్ వరల్డ్ పోటీలకు రూ.54 కోట్లు పెట్టు-బడి పెట్టామని చెప్పారు. అందులో సగమే ప్రభుత్వం కేటాయిస్తుందని..మరో సగం ప్రమోటర్‌ల నుంచి సేకరిస్తామని స్పష్టం చేశారు. ఇది చరిత్రాత్మక కార్యక్రమమని.. సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ నెలవు అని వ్యాఖ్యానించారు. మహిళల అంతః సౌందర్యాన్ని సెలబ్రేట్ చేయడం మిస్ వరల్డ్ పోటీ-ల ఉద్దేశమని అన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పదని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. తెలంగాణలో మహిళలకు అన్ని రంగాల్లో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రపంచానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారం, పర్యాటక అందాలను తెలియజేసేందుకు ఇలాంటి



కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయని చెప్పుకొచ్చారు. సౌత్ కొరియా స్క్విడ్ గేమ్, బీటీ-ఎస్ బ్యాండ్ లాంటివి దేశ ఎకానమీకి ఎంతో ఉపయోగపడ్డాయని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ పెరు ప్రఖ్యాతులతో పాటు- ఆర్థికంగానూ వృద్ధి సాధిస్తుందని భావిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ప్రపంచ స్థాయి పెట్టు-బడులు ఆకర్షించేందుకు ఇది మంచి అవకాశమని తెలిపారు రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. ఈ అందాల పోటీ-లను మహిళా సాధికారతకు ప్రతీకగా చూడాలని చెప్పారు. ప్రభుత్వాన్ని విమర్శించేందుకు, రాజకీయ కోణంలో ఈ పోటీలను చూడటం సరికాదని మంత్రి జూపల్లి కృష్ణారావు హితవు పలికారు. బేగంపేట్ టూరిజం ప్లాజాలో ఇవాళ జరిగిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా పాల్గొని సందడి చేశారు. నమస్తే ఇండియా అంటూ 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా పలకరించింది. అతిథులు చాలా గొప్పగా స్వాగతం చెప్పారని అన్నారు. తన ప్రయాణంలో, తన హృదయంలో భారతదేశానికి చాలా ప్రాధాన్యత ఉందని తెలిపారు. భారత కల్చర్, ఆర్ట్స్ చాలా గొప్పగా ఉంటాయని వివరించారు. భారతదేశం చాలా ఇన్‌స్పైరింగ్ అని తెలిపారు. భారత్ విలువలను బోధిస్తుందని.. భిన్నత్వంలో ఏకత్వానికి ఎంతో గొప్ప భావన ఉందని చెప్పుకొచ్చారు. ఎన్నో భాషలు ఉన్నా అంత ఒక్కటిగా ఉండటం భారతదేశం స్ఫూర్తి అని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీ-లు కూడా అంతే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని చెప్పారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించడం మంచి అనుభూతిని ఇచ్చిందని క్రిస్టినా పిజ్కోవా పేర్కొన్నారు. తెలంగాణ త్రిలింగ దేశంగా ప్రాముఖ్యత కలిగిందని తెలంగాణ పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్ తెలిపారు. ఈ ప్రాంతానికి 2500 ఏళ్ల చరిత్ర ఉందని ఉద్ఘాటించారు. రాష్ట్రం ఏర్పడిన 11 ఏళ్లలో ఎంతో వృద్ధి సాధించామని చెప్పారు. రామప్ప, వేయి స్థంభాల ఆలయం, చార్మినార్, గోల్కొండ కోట లాంటి ఎన్నో గొప్ప కట్టడాలు ఇక్కడ ఉన్నాయని అన్నారు. మే నెలలో జరుగనున్న మిస్ వరల్డ్ పోటీ-లను తెలంగాణ సంస్కృతి ప్రతిభింభించేలా నిర్వహించనున్నామని చెప్పారు. మెడికల్ టూరిజంలో తెలంగాణకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. సినిమా, ఆహార రంగాల్లో తెలంగాణకు పెట్టింది పేరని చెప్పారు. అత్యంత సురక్షిత పర్యాటక ప్రాంతం తెలంగాణ అని స్మితా సభర్వాల్ పేర్కొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## ఆట



# విడాకులు తీసుకున్న చాహల్, ధనశ్రీ

### విడాకులు మంజూరు చేసిన బాంద్రా ఫ్యామిలీ కోర్టు

### ధన శ్రీకి రూ.4.75 కోట్లు భరణం చెల్లింపు

**అక్షిత ప్రతినిధి :**

భారత స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు తీసుకున్నారు. ముంబయిలోని బాంద్రా ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేసినట్లు చాహల్ తరఫు న్యాయవాది నితిన్ కుమార్ గుప్తా వెల్లడించారు. విడాకుల పిటిషన్ విచారణ కోసం చాహల్, ధనశ్రీ గురువారం కోర్టుకు వచ్చారు. అయితే విడాకులు కోరుతూ ఈ జంట ఫిబ్రవరి 05న ఫ్యామిలీ కోర్ట్?ను ఆశ్రయించింది. తాము పరస్పర అంగీకారంతో విడిపోతున్నందు వల్ల 6 నెలల కూలింగ్ పీరియడ్?ను మినహాయించాలని కోర్టును కోరింది. దీనిని ఫ్యామిలీ కోర్టు తిరస్కరించింది. దీంతో ఈ జంట బాంబే హై కోర్టును ఆశ్రయించగా, పరస్పర అంగీకారం ఉన్నప్పుడు విరామ గడువు అవసరం లేదని ఇటీవల రద్దు చేసింది. విడాకుల పిటిషన్‌పై గురువారం నాటికి నిర్ణయం తీసుకోవాలని ఫ్యామిలీ కోర్టును ఆదేశించింది. ఈ క్రమంలో విచారణ చేపట్టిన కోర్టు చాహల్, ధనశ్రీకి విడాకులు మంజూరు చేసింది. అలాగే ధన శ్రీకి భరణం కింద రూ.4.75 కోట్లు ఇవ్వడానికి చాహల్ అంగీకరించినట్లు సమాచారం. ఈ మొత్తంలో చాహల్ ఇప్పటికే రూ. 2.37 కోట్లు చెల్లించినట్లు తెలుస్తోంది. కూలింగ్ పీరియడ్ పిటిషన్‌ను తోసిపుచ్చినందున భరణం కింద చెల్లించాల్సిన మిగతా మొత్తాన్ని న్యాయస్థానం పరిగణనలోకి తీసుకోవడం లేదని పేర్కొంది. చాహల్, ధనశ్రీ వివాహం 2020లో జరిగింది. సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉండే ఈ జంట గతంలో పెట్టిన పోస్టులు అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. సామాజిక మాధ్యమాల్లో వీరిద్దరూ ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం, ధనశ్రీ తన పేరు నుంచి చాహల్ పదాన్ని తొలగించడం వల్ల వీరు విడిపోతున్నారని వార్తలొచ్చాయి. తాజాగా వారిద్దరికి విడాకులు మంజూరయ్యాయి. కాగా, మార్చి 21నుంచి చాహల్ ఐపీఎల్? టోర్నమెంట్?లో బిజీగా ఉండనున్నాడు. ఈ సీజన్?లో చాహల్ పంజాబ్ కింగ్స్? ఫ్రాంచైజీకి ఆడనున్నాడు.

# సీఎస్‌కేను మరో రెండేళ్లు నిషేధించండి!

### చెన్నై జట్టు అభిమానుల డిమాండ్

**అక్షిత ప్రతినిధి :**

చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) ఫ్రాంచైజీని మరో రెండేళ్ల పాటు నిషేధించాలని ఆ జట్టు అభిమానులే డిమాండ్ చేస్తున్నారు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ.. టికెట్ల విషయంలో అభిమానులను దారుణంగా మోసం చేసిందని ఆరోపిస్తున్నారు. టికెట్లను అధిక ధరలకు విక్రయించడమే కాకుండా.. సగం టికెట్లను మాత్రమే ఆన్‌లైన్‌లో పెట్టారని మండిపడుతున్నారు.ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా మార్చి 23(ఆదివారం)న చెపాక్ మైదానం వేదికగా ముంబై ఇండియన్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్ తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్ల అమ్మకాలు బుధవారమే ప్రారంభమయ్యాయి. చెన్నై చెపాక్ స్టేడియానికి 40 వేల సీటింగ్ కెపాసిటీ ఉండగా.. ఇందులో 35వేలకు పైగా టికెట్లను ఆన్‌లైన్ ద్వారా విక్రయించాలి.అయితే ఆన్‌లైన్‌లో రిలీజ్ చేసిన క్షణాల్లోనే టికెట్లన్నీ అయిపోయాయి. టికెట్ల కోసం గంటలకొద్దీ ఆన్‌లైన్ వేదికగా వేచి ఉన్నా.. దొరకలేదని, అసలు టికెట్లు ఆన్‌లైన్ ద్వారా అమ్మడం లేదని సీఎస్‌కే ఫ్యాన్స్ ఆరోపిస్తున్నారు. స్టేడియంలోని సగం టికెట్లను తెలిసిన వారికే ఇస్తున్నారని, మరికొన్ని బ్లాక్‌లో అమ్ముతున్నారని ఫ్యాన్స్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. 40 వేల టికెట్లు మాత్రమే ఉండగా.. ఈ మ్యాచ్ కోసం రెండు లక్షల యాభై వేల మంది వేచి చూసినట్లు గణంకాలు చెబుతున్నాయి. చెన్నైలో ధోనీకి ఫుల్ క్రేజ్ ఉండటంతో పాటు ముంబై ఇండియన్స్ తరఫున రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ బరిలోకి దిగుతుండటం కూడా టికెట్లను డిమాండ్‌ను అమాంతం పెంచినట్లు తెలుస్తోంది.చెపాక్ స్టేడియంలో కనీస టికెట్ ధరనే రూ. 1400గా ఉండగా.. బ్లాక్‌లో ఒక్కో టికెట్‌ను 10 రెట్లు పెంచి అమ్ముతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే చెన్నై సూపర్ కింగ్స్‌ను మరో రెండేళ్ల పాటు నిషేధం విధించాలని సోషల్ మీడియా వేదికగా ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. గతంలో స్పాట్ ఫిక్సింగ్ ఉదంతం నేపథ్యంలో చెన్నై సూపర్



కింగ్స్‌తో పాటు రాజస్థాన్ రాయల్స్‌పై రెండేళ్ల పాటు నిషేధం విధించిన విషయం తెలిసిందే.



# పరిశ్రమకు మొండిచేయి

### బడ్జెట్‌లో కేటాయించింది 3527 కోట్లే

### పెండింగ్ సబ్సిడీలే 2500 కోట్లు

### కొత్త పారిశ్రామిక వాడలకు భూమేది?

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పారిశ్రామికరంగానికి ఇబ్బందులు తప్పేలా కనిపించడం లేదు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పారిశ్రామిక రంగానికి అరకొర నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నది. ఇప్పటికే సబ్సిడీలకోసం రూ.2,500 కోట్ల బకాయిలు చెల్లించాల్సివుండగా..2025-26 బడ్జెట్‌లో పరిశ్రమల శాఖకు రూ.3,527 కోట్లు మాత్రమే కేటాయించింది. వీటిలో మూడో వంతు సబ్సిడీలకే చెల్లించాల్సి వుంటుంది. దీంతో పేరుకుపోయిన బకాయిలు విడుదలవుతాయో, లేదో అనే సందేహాలు పారిశ్రామిక వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. వీటితోపాటు అనేక కొత్త పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించడం విశేషం.తాజా బడ్జెట్‌లో పరిశ్రమలు, వాణిజ్య శాఖకు ఎస్టాబ్లిష్‌మెంట్ పద్దు కింద రూ.115 కోట్లు, స్కీమ్‌లకు రూ.3,783 కోట్లు కలిపి మొత్తం రూ.3,527 కోట్లు కేటాయించింది. ఇందులో ప్రోత్సాహకాలకు రూ.1,730 కోట్లు, గ్రామీణ, చిన్నతరహా పరిశ్రమలకు రూ.1,049.50 కోట్లు, మూలధన పనులకు రూ.371 కోట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు రూ.137.5 కోట్లు ప్రతిపాదించింది.

వచ్చే ఐదేండ్లలో రూ.4,000 కోట్లతో 25 వేలకుపైగా కొత్త ఎంఎస్ఎంఈ పరిశ్రమలను స్థాపించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపింది. రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో గ్రీన్‌ఫీల్డ్ ఫార్మా క్లస్టర్లు ఏర్పాటుచేస్తామని, ఇందులో యాంటీ బయోటిక్స్, సింథటిక్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, న్యూట్రాస్యూటికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు, కాస్మోటిక్స్ తదితర వాటికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపింది.పారిశ్రామిక వికేంద్రీకరణే లక్ష్యంగా 2050 నాటికి రాష్ట్రమంతటా పారిశ్రామిక వృద్ధి జరగాలనే ఉద్దేశంతో మెగా మాస్టర్‌ప్లాన్-2050ని రూపొందించినట్టు వెల్లడించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఐటీ, ఫార్మా, హెల్త్‌కేర్, ఫుడ్‌ప్రాసెసింగ్, స్పోర్ట్స్, ఆటోమొబైల్, గార్మెంట్స్, మెటల్‌వేర్, చేనేత, ఆభరణాలు తదితర క్లస్టర్లను ఏర్పాటుచేసి పరిశ్రమల అభివృద్ధికి చర్యలు తీసుకోవడంతోపాటు హైదరాబాద్-వరంగల్ పారిశ్రామిక కారిడార్ ఎన్‌హెచ్-163కి ఇరువైపులా పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని తెలిపింది. అయితే కొత్త పారిశ్రామికవాడల ఏర్పాటుకు భూసేకరణ సమస్యగా మారింది. భూసేకరణ విషయంలో రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ప్రభుత్వం అసైన్డ్‌భూములు, పచ్చని పంట పొలాలను పారిశ్రామికవాడలుగా మార్చేందుకు వరుస నోటిఫికేషన్లను జారీచేస్తున్నప్పటికీ, రైతులు మాత్రం తమ భూము లు వదులుకునేందుకు ససేమిరా అంటున్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

# వాహన ధరలకు మళ్లీ రెక్కలు..

### ఆ జాబితాలో హ్యుందా య్, హోండా

### ధరలు పెంచుతున్నట్లు ప్రకటించిన హ్యుందాయ్, హోండా

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

వాహన ధరలకు మళ్లీ రెక్కలువచ్చాయి. మరో రెండు సంస్థలు తమ వాహన ధరలను పెంచబోతున్నట్లు తాజాగా ప్రకటించాయి. ఇప్పటికే పలు ఆటోమొబైల్ సంస్థలు వాహన ధరలు పెంచుతున్నట్లు ప్రకటించగా..తాజాగా ఈ జాబితాలోకి హ్యుందాయ్, హోండాలు కూడా చేరాయి. ఏప్రిల్ నుంచి ఈ కొత్త ధరలు అమలులోకి రానున్నట్లు పేర్కొన్నాయి.ఉత్పత్తి వ్యయం అధికం కావడంతోపాటు నిర్వహణ ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వస్తున్నదని ఇరు సంస్థలు ప్రకటించాయి. దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన హ్యుందాయ్ మోటర్ ఇండియా తన వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు తెలిపింది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో ఆయా మాడళ్లు మరింత ప్రియంకానున్నాయి.ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు కమోడిటీ ధరలు, నిర్వహణ ఖర్చులు అధికం కావడంతో సంస్థపై పడుతున్న భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా ధరలు పెంచాల్సి వస్తున్నదని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. జనవరి నెలలో వాహన ధరలను రూ.25 వేల వరకు పెంచిన విషయం తెలిసిందే. ప్రస్తుతం సంస్థ రూ.5.98 లక్షల నుంచి రూ.46.3 లక్షల లోపు ధర కలిగిన పలు మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది. మరోవైపు, హోండా కార్స్ ఇండియా కూడా ధరలను సవరిస్తున్నట్లు తెలిపింది.

# ఒకే దేశం -ఒకే ఎన్నిక బిల్లుతో దేశ ప్రగతి ప్రయోజనాలు

## జిల్లా కన్వీనర్ పజ్జూరి లక్ష్మీనరసయ్య

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**





ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రచారంలో భాగంగా, చేర్యాల మండల కేంద్రంలోని గురువారం స్థానిక వాసవి గార్డెన్ లో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒకే దేశం, ఒకే ఎన్నిక జిల్లా కన్వీనర్ పజ్జూరి లక్ష్మీనరసయ్య హాజరై మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు వేరువేరు జరగడం వల్ల అనేక సమస్యలతో ఆర్థికంగా కూడా దేశ ప్రగతి కుంటుపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం..ఒకే ఎన్నిక విధానాన్ని అమలు చేసేందుకు బిల్లు రూపొందించిందని, ఈ బిల్లు వల్ల దేశ ప్రగతి కలిగే ప్రయోజనాలను, కార్యకర్తలు, పోలింగ్ బూతుల వారిగా ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమా రాణి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్ర మహేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, సీనియర్ నాయకులు ముచ్చెంతుల సిద్ధారెడ్డి, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి యాసరేణి లక్ష్మీపతి, కుర్రరం బాల నర్సయ్య ,గోపాల్ రెడ్డి, కర్క తిరుపతి రెడ్డి, మహేష్, రవీందర్ రెడ్డి, అజిత్, కృష్ణమూర్తి, శ్రీనివాస్, కనకయ్య, దినేష్, లక్ష్మా రెడ్డి, మల్లేశం, బాల్ రెడ్డి, రవి,రాజు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయి లోనే విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యం ఎంచుకోవాలి

## ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

**నడిగూడెం,అక్షిత న్యూస్:**





మండల కేంద్రం లోని ఎస్వి ఆర్ టెక్నో స్కూల్ 6వ వార్షికోత్సవ కార్యక్రమానికి మండల ఎస్ఐ అజయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ...విద్యార్థులు పాఠశాల స్థాయి లోని జీవిత లక్ష్యాని ఎంచుకొని ఆ దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్,కరస్పాండెంట్ ఉపేందర్ మాట్లాడుతూ... పాఠశాల లో విద్యార్థులకు ప్రణాళిక ప్రకారం పాఠలు బోధిస్తూ వారి బంగారు భవిష్యత్తు కు మంచి పునాదులు వేస్తున్నామని అన్నారు. మా పాఠశాల దినదినాభివృద్ధికి సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. మీ సహకరం ఎప్పుడు ఇలానే ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం...

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆశయం ప్రకారం ఎన్నో దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ ఆకాంక్షను నెరవేర్చిన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటానికి.. దుండిగల్ పురపాలక లో ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేశ్ అధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ రాము గౌడ్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కర్రోల్ల సదానందం,దుండిగల్ మున్సిపాలిటీ ఓబిసి సెల్ అధ్యక్షులు కుమార్ యాదవ్,అర్కల విజయ్ గౌడ్,పరశురాం గౌడ్,రాహుల్, ధర్మారెడ్డి,చెవిటి శ్రీనివాస్ మరియు దుండిగల్ మున్సిపాలిటీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# ఆటో డ్రైవర్ల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి

**మిర్యాలగూడ, మార్చి 20 అక్షిత ప్రతినిధి :**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు సూర్యాపేట పర్యటనలో భాగంగా నార్కట్పల్లి వివేరా హెూటల్ వద్ద గురువారం తెలంగాణ ఆటో మోటార్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ నాజర్ అలీ మీర్జా, నల్లగొండ జిల్లా అధ్యక్షులు కలగోని యాదయ్య గౌడ్ కలిసిఆటో కార్మికులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీయాలని కోరారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు మాకు అండగా నిలబడి ప్రభుత్వంపై పోరాడి మాకు న్యాయం చేయాలని నల్గొండ జిల్లా ఆటో డ్రైవర్లు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన వారిలో ఆటో డ్రైవర్లు సైదులు, వెంకన్న, చోటు, సోహెల్, శంకర్, ఖాజా మొయిన్ మీర్జా, నరేందర్, గోరేమియా, జానీ ఆటో డ్రైవర్లు ఓనర్లున్నారు.



# ప్లాస్టిక్ బదులు అందరూ జూట బ్యాగులు చేతి కర్ర సంచులు వాడాలి..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధిలో.కమీషనర్ ఎన్. వేంకటేశ్వర్ నాయక్ సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ లో బాగంగా కిరాణాషాపులు హెూటల్స్, రెస్టారెంట్లు లలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ 120 మైక్రోన్ కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ ను వాడవద్దని వివరించినారు, అదేవిధంగా స్పెషల్ టీంలను ఏర్పాటు చేసారు ముఖ్యంగా సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడే, కిరాణా షాపులు, హెూటల్స్ , చికెన్ మటన్ దుకాణాలపై రైడ్ చేసి సింగల్ యూస్ ప్లాస్టిక్ అమ్మేవారికి పెనాల్టీ విధించడం జరుగుతుంది గురువారం మున్సిపల్ పరిధిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడే వారికీ 26,500/- పెనాలిటి వేశారు, అదేవిధంగా ప్లాస్టిక్ బదులు అందరూ జూటు బ్యాగులు చేతి కర్ర సంచులు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మేనేజర్ బి లక్ష్మయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ కే అంజయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, రెడ్ లైసెన్స్ విభాగం వరప్రసాద్ వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..





# డ్రగ్స్,గంజాయి మాదక ద్రవ్యాలను తరిమికొట్టాలి

## డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో

## మిర్యాలగూడలో 2 కే రన్

**మిర్యాలగూడ మార్చి 20 అక్షిత ప్రతినిధి :**




డ్రగ్స్,గంజాయి వంటి మాదకద్రవ్యాలను నేటి యువత తరిమికొట్టాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ కోరారు. భగత్ సింగ్ స్మారక విద్యార్థి యువజనోత్సవాలలో భాగంగా గురువారం మిర్యాలగూడ పట్టణంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలు నిర్మూలించాలని 2 కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత ఇక చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా వాటిని అధిగమించి చదువులో, సేవా కార్యక్రమాల్లో,క్రీడా రంగాల్లో ముందుండాలని అన్నారు. మాదక ద్రవ్యాల వలన యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని ఆ మత్తులో ఎవరూ పడకూడదన్నారు. విద్యార్థులను, యువతను చైతన్యపరచడంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాలు ఎల్లప్పుడూ ముందుంటాయని ఆయన అన్నారు. భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లకు నిజమైన నివాళి అంటే యువత ప్రభుత్వ విధానాలను,మతోన్మాదం మీద పోరాటం చేయటమే అని వారు అన్నారు. భగత్ సింగ్ మతోన్మాదం మీద ఆనాడే పోరాటం చేశారని,అందుకే నేటి యువత వారి ఆశయాలు ముందు తీసుకు పోవాలంటే మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని వారు అన్నారు. అవినీతి, మతోన్మాదం, డ్రగ్స్,గంజాయి,అశ్లీల సినిమాలు,కార్పొరేట్ క్రీడలు, అత్యాచారాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, మద్యం, కల్తీ, ఇవే కాక రాజకీయ రంగంలో,ఆర్థిక రంగంలో రుగ్మతల మీద,దేశంలో విద్య కషాయికరణకు, మతోన్మాదానికి, డ్రగ్స్,మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులు,యువకులు పోరాడాలని, ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను,ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు జగన్ ,సైదా నాయక్,డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పల్ల భిక్షం,ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న,రమేష్,శివ,వంశీ,రాజు,అఖిల్,మహేష్,సురేష్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు మేరుగైన వైద్య సేవలు అందించడమే ప్రజా ప్రభుత్వలక్ష్యం



**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో కటికేల శంకరయ్య యాదవ్ కోన్ని రోజుల క్రితం అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకుని స్థానిక నాయకులతో కలిసి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గారికి హాస్పిటల్ బిల్స్ ఇవ్వడం జరిగింది వారి సహకారంతో మంజూరైన 39000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్ గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారుడు కటికేల శంకరయ్య యాదవ్ కు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జి. శ్రీనివాస్ మూర్తి, మాజీ ఉపసర్పంచ్ , అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, కాంగ్రెస్ నాయకులు వద్దే రాజు, సి. లింగం యాదవ్, సిహెచ్ లక్ష్మణ్ ముదిరాజ్, పులిజాల విష్ణు, వట్టెల పాండు యాదవ్, తుపాకుల పవన్, వానరాశి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టంపై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**దేవరకొండ / అక్షిత ప్రతినిధి :**



తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయడం పట్ల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ చట్టం అమలు చేయడానికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నేతలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ సామాజం ఎనో ఏళ్ల తరబడి పోరాడిందని దీనికి చట్టరూపం కల్పించడం సమాజ ప్రగతికి గొప్ప అడుగని అభివర్ణించారు. ఎస్సీ వర్గీకరణ వల్ల మాదిగ, మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. త్వరలో చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసి మాదిగలకు,అట్టడుగు ఎస్సీ కులాలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు, దేవరకొండ ఇంచార్జ్ పోతెం సహదేవుడు,బేడ బుడిగ జంగం జిల్లా కార్యదర్శి రేవల్లి ముత్యాలు, జిల్లా కార్యదర్శి ఆరేకంటి యేసయ్య, పట్టణ అధ్యక్షుడు పొట్ట ప్రభు, రాష్ట్ర అధికార ప్రతినిధి సీతయ్య, నేరేడుగొమ్ము మండల ఇంచార్జ్ నల్ల చెన్నయ్య, మండల నాయకులు జిల్ల లక్ష్మయ్య, పొట్ట శేఖర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ లో ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు ఆమోదించిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో మున్సిపల్ సర్కిల్ అంబేద్కర్ ప్రాంగణం ముందు బాణాసంచా టపాకులు పేల్చి మిఠాయిలు తిని సంబరాలు జరుపుకున్నారు అలాగే అమరవీరులకు పూలమాలలు వేసి వారి ప్రాణ త్యాగాలు వృధా కాలేవని కొనియాడారు సుదీర్ఘమైన 30 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానంలో మందకృష్ణ మాదిగ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తన జీవితాన్ని ధారపోశారు ఈ ఉద్యమంలో ఎందరో అమరులయ్యారని వారికి ఈ రిజర్వేషన్లు అంకితం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ జిల్లా మాదిగ మహిళా సమాఖ్య నడిమి దొడ్డి సలోమి సీనియర్ నాయకులు మట్టా నర్సింలు కె కురుమయ్య ముంగియ విజయ్ కుమార్ బి కురుమయ్య అరుణ వాణి తదితరులు పాల్గొన్నారు..

# నేటి నుంచి పది పరీక్షలు

## సిసి కెమెరాల మధ్య పకడ్బందీ ఏర్పాట్లు

## హాజరు కానున్న 2,737 మంది విద్యార్థులు

**మిర్యాలగూడ, మార్చి 20 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో ఈనెల 21 నుండి నుండి ఎస్ఎస్సి పరీక్షలు జరుగుతాయని అన్ని కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ మండల విద్యాధికారి లావురి బాలునాయక్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో 12 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్ఎస్సి పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతాయన్నారు. అన్ని కేంద్రాలలో పరీక్షలకు హాజరై విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించామన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని 12 పరీక్ష కేంద్రాలలో 2,737 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. బాలురు 1,417 బాలికలు 1,320 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.

# ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక..

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్

మేడ్చల్, అక్షిత బ్యూరో : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని గురువారం129 సూరారం డివిజన్ షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని ఎం.జె గార్డెన్స్ నందు బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన దావత్.ఇ ఇఫ్తార్ కార్యక్రమానికి మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ. ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. మతాలకతీతంగా ఇతరులు ఇఫ్తార్ విందులో పాల్గొనడం సోదరభావాన్ని పెంచి లౌకిక విలువలను కాపాడుతాయి. ముస్లిం సోదరులు నెలరోజులపాటు అత్యంత కఠిన నియమాలతో ఆ అల్లాను ప్రార్థిస్తారని, అల్లా దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపిస్తూ ఉపవాసాన్ని విరమింప చేశారు. ఈ కార్యక్రమం లో పలు డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, మతపెద్దలు, మైనార్టీ నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు...





www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# యూకే పార్లమెంట్‌లో చిరంజీవికి సత్కారం..

మెగాస్టార్ చిరంజీవి.. ఇది ఒక పేరు కాదు బ్రాండ్. ఇండియన్ సినిమాలో తనకంటూ ప్రత్యేక పేజ్ లిఖించుకున్నారు. నాలుగున్నర దశాబ్దాలకు పైగానే టాలీవుడ్ ఇండస్ట్రీని రూల్ చేస్తున్న చిరంజీవి ఎన్నో అవార్డులని కూడా అందిపుచ్చుకున్నారు. తాజాగా యుకే పార్లమెంట్ నుంచి అరుదైన సత్కారం అందుకున్నారు. చిరంజీవికి యూకే పార్లమెంట్‌లోని గ్రూప్ ఆఫ్ ఎంపీలు కలిసి లైఫ్ టైమ్ అఛీవ్‌మెంట్‌తో సత్కరించారు. యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో వేడుక జరిగింది. పార్లమెంట్ సభ్యులు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్ మన్ తదితరులు పాల్గొని చిరంజీవికి అవార్డ్ అందించారు. చిరంజీవిని హౌజ్ ఆఫ్ కామన్స్- యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించగా, అందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# మోహన్ బాబు బర్త్ డే స్పెషల్..

టాలీవుడ్ సినిమా స్థాయి పెరగడంతో అన్ని భారీ బడ్జెట్ చిత్రాలే రూపొందుతున్నాయి. వాటిలో కన్నప్ప చిత్రం కూడా ఒకటి. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. ఇందులో ప్రభాస్ మరియు అక్షయ్ కుమార్, మోహన్లాల్ వంటి స్టార్స్ ముఖ్యపాత్రలు పోషిస్తుండడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. సినిమా నుండి . తొలుత వచ్చిన టీజర్ పై ట్రోల్స్ రాగా, ఇటీవల రిలీజ్ అయిన టీజర్ మరియు పాటలతో ఈ ట్రోలింగ్ ఆగిపోయింది. ఏప్రిల్ 25న రిలీజ్ కానుండడంతో ప్రమోషన్స్ స్పీడ్ పెంచారు. ఈ క్రమంలోనే నేడు మోహన్ బాబు బర్త్ డే సందర్భంగా గ్లింప్స్ విడుదల చేశారు.







# లేడి దర్శకురాలితో నిహారిక ఫీచర్ ఫిల్మ్

మెగా డాటర్ నిహారిక కొణిదెల ఒకవైపు సినిమాలలో నటిస్తునే మరోవైపు నిర్మాతగా రాణిస్తుంది. ఇప్పటికే 'కమిటీ కుర్రోళ్ళు' సినిమాను నిర్మించి సూపర్ హిట్ అందుకున్న ఈ భామ తాజాగా మరో సినిమాను నిర్మించబోతుంది. నిహారిక తన సొంత ప్రొడక్షన్ బ్యానర్ అయిన 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్' బ్యానర్‌పై మరో ఫీచర్ ఫిల్మ్ తెరకెక్కించబోతుంది. ఈ ప్రాజెక్ట్‌కు మానస శర్మ( దర్శకత్వం వహించబోతుంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌లో ఇంతకుముందే క్రియేటివ్ డైరెక్టర్‌గా రెండు సిరీస్‌లను తెరకెక్కించింది మానస. మానస దర్శకత్వంలో వచ్చిన 'ఒక చిన్న ఫ్యామిలీ' జీ5 ప్లాట్‌ఫామ్‌లో ప్రసారమవుతుండగా.. 'బెంచ్ లైఫ్' సిరీస్ సోనీలీవ్‌లో ప్రేక్షకులను అలరిస్తుంది. ఇప్పుడు ఆమె తన మూడో ప్రాజెక్ట్‌గా ఒక ఫీచర్ ఫిల్మ్‌ను రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

# నాగార్జున హోస్ట్‌గా ఉంటే బిగ్ బాస్ షోకి అస్సలు వెళ్లను..

బుల్లితెర బిగ్ రియాలిటీ షో బిగ్ బాస్ కార్యక్రమం తెలుగులో సక్సెస్ ఫుల్‌గా నడుస్తుంది. ఎన్టీఆర్,నాని మొదటి రెండు ఎపిసోడ్స్‌కి హోస్ట్‌గా ఉండగా, ఆ తర్వాత నాగార్జుననే షోని నడిపిస్తూ వస్తున్నారు. అయితే కొందరికి నాగార్జున హోస్టింగ్ అంటే ఇష్టం, మరి కొందరికి మాత్రం అస్సలు ఇష్టం ఉండడం లేదు. ఆ కోవలోనే చేరింది ఆర్జీవీ కాంపౌండ్ నుంచి బిగ్ బాస్ హౌస్ లోకి వచ్చిన సోనియా ఆకుల. ఈ అమ్మడు పలు సినిమలలో చిన్న చిన్న పాత్రలు చేసింది. ఈ క్రమంలోనే బిగ్ బాస్ సీజన్ 8లో కంటెస్టెంట్ గా వచ్చి నాలుగు వారాలకే బయటకు వచ్చేసింది.



# పక్కా ప్రణాళికతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ



## ప్రధాన రోడ్డుపై పండ్ల, కూరగాయల చిరువ్యాపారులకు

## ప్రజల సహకారంతో ఫ్లైఓవర్ కింద

## అత్యాధునిక మార్కెట్ ఏర్పాట్లు

## అభివృద్ధి, ట్రాఫిక్ మెరుగుకై

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, మార్చి 20 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణ అభివృద్ధి, ట్రాఫిక్ నియంత్రణ మెరుగు కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ స్పాన్(ఖానా)లలో ఉన్న ఖాళీ స్థలంలో వాహనాల పార్కింగ్, పండ్ల, దుకాణాలు అత్యాద్దునీకంగా ఏర్పాటు చేసేందుకుగాను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, డిఎస్పీ కె. రాజశేఖర్ రాజుతో కలిసి గురువారం పరిశీలించారు. ప్రధాన రహదారిపై ఉన్న చిరువ్యాపారులను తరలించే, ప్రయత్నంలో భాగంగా సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు ఇతర అధికారులతో కలసి సుమారు 400 మీటర్ల మేర ఫ్లై ఓవర్ కింద ఉన్న స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవన్నారు. హౌసింగ్ బోర్డు కాలనీ నుండి హనుమాన్ పేట ఫ్లైఓవర్ వరకు ముఖ్యంగా సాగర్ రోడ్లో విపరీతమైన ట్రాఫిక్ పెరిగినందువలన వీధి వ్యాపారుల తోపుడు బండ్లతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయక తప్పడం లేదన్నారు. తోపుడుబండ్ల వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఫ్లైఓవర్






కింద అన్ని సౌకర్యాలతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు నిశ్చయించామన్నారు. కొన్ని స్పాన్(ఖానా)లలో డీసీఎంలు, బొలెరోలు, జెసిబి లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. చిరువ్యాపారులకు మంచి అనువైన స్థలమని ఆయన అన్నారు. ఫ్లై ఓవర్ ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణం, ఫ్లై ఓవర్ కింది భాగంలో సీసీ ఫ్లోరింగ్ పనులు వెంటనే చేపట్టాలని మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్, డిఇఇ బి. వెంకన్నను ఆదేశించారు. విపక్షాలు విమర్శలు చేయడం మానుకోవాలని, మిర్యాలగూడ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా ప్రభుత్వ నిర్ణయానికి సహకరించాలని కోరుతున్నామన్నారు. ప్రతి అంశాన్ని రాద్ధాంతం చేయడమే పనిగా ప్రతిపక్షాలు ఉండటం శోచనీయమన్నారు. విపరీతంగా పెరిగిన పట్టణ జనాభా ప్రజల సౌకర్యం కోసం విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేయాలని తాను అసెంబ్లీలో ప్రస్తావించగా, దానిని తప్పుడు ప్రచారం చేయటం ప్రతిపక్ష పార్టీల విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. మిర్యాలగూడ అభివృద్ధి కోసం తమ అనుభవంతో ఎలాంటి సలహాలు ఇచ్చిన పాటించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ, డిఎల్పిఓ రాఘవ రావు, ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ మోతిరాం, ఆర్ అండ్ బి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బియ్యం పరిశ్రమకు ప్రత్యేక ఫీడర్ అవసరం





## విద్యుత్ అవసరాల మేరకు చర్యలు తీసుకోండి

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ మార్చి 20 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో ముఖ్యంగా మిర్యాలగూడ పట్టణం, మండలంలో పారిశ్రామిక రంగానికి ప్రత్యేక విద్యుత్ ఫీడర్, గృహ, వాణిజ్య విద్యుత్ అవసరాలకు మరొక ఫీడర్ ఏర్పాటు చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. గురువారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జరిగిన విద్యుత్ అధికారుల, రైస్ మిల్లర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బియ్యం పరిశ్రమ కోసం ప్రత్యేక విద్యుత్ లైన్ కోసం అసెంబ్లీలో చర్చించడంతో ప్రభుత్వం స్పందించిందని సమస్య పరిష్కరించేందుకు విద్యుత్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. గతంలో జరిగిన తప్పిదాలను పునరావృతం కాకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానన్నారు. మిర్యాలగూడ ప్రాంతంలో ముఖ్యంగా ఆసియా ఖండంలోనే ఎక్కువ రైస్ మిల్లులు ఏర్పాటు చేయడంతో విద్యుత్ వినియోగం పెరిగిందని విద్యుత్ వినియోగానికి తగినట్లుగా ఇండస్ట్రియల్ కోసం ప్రత్యేక ఫీడర్, వాణిజ్య గృహ అవసరాల నిమిత్తం మరొక ఫీడర్ ఏర్పాటు చేయాలని కోరానన్నారు. నేను మాట్లాడిన మాటలను అవగాహన రాహిత్యంతో ప్రతిపక్షాలు వక్రీకరిస్తూ దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గానికి వివిధ అవసరాల నిమిత్తం నిత్యం 30 వేల మంది వస్తూ ఉంటారరన్నారు. దానిని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి విద్యుత్ అంతరాయం తలెత్తకుండా వేరువేరు విద్యుత్ లైన్లు అడిగానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నియోజకవర్గంలో ఎక్కడ కూడా విద్యుత్ సమస్య తలెత్తలేదన్నారు. రైతులు , ప్రజలు విద్యుత్ సమస్య ఉందని ఎక్కడ రోడ్ ఎక్కలేదన్నారు. రాబోయే రోజుల్లో విద్యుత్ విద్యుత్ సరఫరాలో అంతరాయం తలెత్తకుండా అధికారులు కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. చిరు వ్యాపారుల కోసం ఫ్లైఓవర్ క్రింద ఏర్పాటు చేస్తున్నాం మార్కెట్ ఏర్పాటుకు రైస్ మిల్లర్స్ కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో టీజీఎస్పీడిసిఎల్ చీఫ్ ఇంజనీర్ బిక్షపతి, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఐతగొని వెంకటేశ్వర్లు, డివిజనల్ ఇంజనీర్ ఎం. శ్రీనివాసచారి, ఎడిఇ కె. రవికుమార్, రవినాయక్, ఎఇ రవీందర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి. వెంకటరమణ చౌదరీ, బండారు కుశలయ్య, ఉపాధ్యక్షుడు ఘంటా అశోక్ రెడ్డిలు పాల్గొన్నారు.

# తైబజార్‌పై పట్టింపు ఉన్నట్టా లేనట్టా..?

## తై బజార్ లో వసూల్...తప్పులు తడకలు దొర్లుతున్నట్లు ఆరోపణలు..

## మున్సిపల్ వారం ఆదాయం వేళల్లో....వసూళ్ల దందా లక్ష్యల్లో

## పని ఒకరిది..పెత్తనం మరొకరిది

## అన్నీ తానై వ్యవహరిస్తున్న శానిటేషన్ జవాన్..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



దుండిగల్ పురపాలక లో తైబజార్ సొమ్ము ఎవరి జోబుల్లోకి



వెళుతుంది,వసూల్ చేసే డబ్బులకు పురపాలక లెక్కలకు పొంతన లేకుండా పోవడం పలు విమర్శలకు తావిస్తుంది, తైబజార్ వేలంపాట నిర్వహణకు అవకాశం ఉన్నా,ఎవరి స్వలాభం కోసం వేలంపాట నిర్వహించడం లేదన్నది స్థానికంగా అనుమానాలు. వ్యక్తమవుతున్నాయి,షాప్ ల లెక్కలు,నిత్యం తైబజార్ ద్వారా వెచ్చే లెక్కలు మున్సిపాలిటీ కి చెల్లించే లెక్కలకు పొంతన లేకుండా పోతుంది,వచ్చే సొమ్మొ ఎవరి జోబుల్లోకి వెళుతుంది,ఎవరికి ఎంత వాటా అనే అనుమానాలు కలుగుతున్నాయు..దుండిగల్ మున్సిపాలిటీలో ఉన్న మార్కెట్లు,ఇతర విక్రయ షాప్ లు,వారాంతపు సొంతల ద్వారా తైబజార్ వసూల్ చేస్తారు,కూరగాయల దుకాణాన్ని బట్టి 20 నుండి 50 రూపాయలు మార్కెట్లో నిర్వహించే ఇతర షాప్ లకు వాటి నిర్వహణను బట్టి వసూల్ చేస్తారు,వసూళ్ల కోసం ఒక శానిటరీ ఇన్స్పెక్టర్,ఒక జవాన్ కు బాధ్యతలు అప్పగించారు,ఇద్దరు విధులు నిర్వహించాల్సి ఉన్నా పెత్తనం జవాన్ ఉండడం అన్నీ తానై వ్యవహరిస్తుండటం పలు విమర్శలకు తావిస్తుంది,ప్రతి దుకాణ దారునికి ఆన్ లైన్ రసీదు ఇవ్వాల్సి ఉంటుంది,రసీదులు ఇవ్వడంలోనే తప్పులు తడకలు దొర్లుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి, మున్సిపాలిటీ లో 6 గ్రామాలు ఉండగా వారాంతపు సొంతలే సుమారు 25 వరకు నిర్వహిస్తున్నారు,ఒక్కో సొంతలో సుమారు 150 నుండి 180 కూరగాయలు ఇతర దుకాణాలు ఉంటాయి,150 దుకాణాల ద్వారా ఒక్కో దుకాణం నుండి 20 రూపాయలు మాత్రమే వాసూల్ చేస్తున్నారు అనుకున్నా వారంలో 75 వేల వరకు మున్సిపాలిటీ చెల్లించాల్సి ఉంటుంది,అంటే నెలకు సుమారు 3 లక్ష్యల 75 వేళ వరకు వాసూల్ అవుతాయన్నమాట, మార్కెట్ల లోని ఇతర షాప్ ల నుండి వచ్చే ఆదాయం వేరు,వచ్చిన సొమ్మును ఏ రోజుకు ఆరోజు మున్సిపల్ కార్యాలయంలో జమ చేయాల్సి ఉంటుంది,వారంలో 35వేల లొపు అనగా సుమారు లక్ష్య 87 వేల ఐదు వందలు మాత్రమే చెల్లుస్తూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి, వచ్చే సొమ్ము లో ఎవరి వాటా ఎంత అనే అనుమానాలు కలుగుతున్నాయి.

### దుండిగల్ తైబజార్ వేలం పాటలో కాలయాపన..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీ,నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ లలో ఇప్పటికే తైబజార్ వేలంపాటలు ముగిశాయి,వేలం పాట అనంతరం తైబజార్ లు ప్రయివేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళుతాయి,మున్సిపల్ చట్టానికి లోబడి కూరగాయల దుకాణాల వద్ద వసూల్ చేయాల్సి ఉంటుంది,ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న దుండిగల్ మున్సిపాలిటీలో తైబజార్ వేలంపాట నిర్వహించకపోవడం పలు ఆరోపణలు తావిస్తుంది, ఎవరు స్వలాభం కోసం వేలంపాట వేయడం లేదనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.

### అన్నే తానై అదనపు బాధ్యతలు ...

### చక్రం తిప్పుతున్న జవాన్...

అతను మున్సిపల్ కార్యాలయంలో శానిటరీ ఇన్స్పెక్టర్ కింద పనిచేసే ఓ జవాన్ మున్సిపాలిటీలో ఏళ్లుగా పాతుకు పోయిన అతను వారాంతపు సొంతల్లో కూరగాయల దుకాణాల వద్ద విధులు నిర్వహిస్తు లక్ష్యల్లో దండుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి,గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే గతంలోవాటర్ ప్లాంట్లు,ఫాకింగ్ మరమ్మత్తులు సైతం ఇతనే నిర్వహిస్తూ అందినకాడికి దండుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి...



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శుక్రవారం, 21 మార్చి 2025
పేజీలు : 8

## ఒకే దేశం.. ఒకే ఎన్నికపై విస్తృత ప్రచారం



వార్త 8లో

# మహిళల చదువుతో సమాజాభివృద్ధి

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి



వార్త 2లో



## యువత ఉపాధికి రాజీవ్ యువ వికాసం

వార్త 8లో



## ఈటెల రాజేందర్‌కి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

వార్త 8లో



## మందకృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

వార్త 8లో

## సిపిని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా సంక్షేమ అధికారి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ గా నియమించబడిన సన్ ప్రీత్ సింగ్ ను గురువారం హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారులు జయంతి తో పాటు సఖి సెంటర్ కౌన్సిలర్, కోఆర్డినేటర్ హైమావతి,కళ్యాణి వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకం కలసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమ వివరాలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు



## మా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి..

### - అడ్మిషన్స్ కోసం వినూత్న ఆలోచన

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



మండల పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పెంచేందుకు సిబ్బంది వినూత్న కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది నిష్ణాతులైన అధ్యాపకులచే బోధన, విద్యార్థుల సృజనకు మరింత పదును పెట్టే అనేక విద్య సంబంధమైన కార్యక్రమాలను కార్యశాలలను సదస్సులను నిర్వహించడం జరుగుతుందని , ఆధునిక ప్రయోగశాలలు అదే విధంగా ఎన్ సి సి, ఎన్ఎస్ఎస్ కూడా మా కళాశాలలో ఉన్నాయంటూ మా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండంటూ వినూత్నంగా ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులకు కరపత్రాలను అందజేస్తూ కోరడం జరిగింది. రామన్నపేట పట్టణ కేంద్రంలో ఇంటర్ పరీక్షలు రాసి బయటకు వచ్చిన విద్యార్థులకు కరపత్రాలను పంపిణీ చేస్తూ తమ కళాశాలలో చేరాలంటూ ప్రచారం చేశారు. కళాశాలలో గల ప్రత్యేకతలను విద్యార్థులకు తెలియజేస్తూ అడ్మిట్ కావాలని సూచించారు. సాధారణంగా ప్రవేట్ విద్యా సంస్థలకు చెందిన సిబ్బంది ఇలా చేస్తుండటం చూస్తుంటాం.

# మహిళల చదువుతో సమాజాభివృద్ధి



## కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

మహిళ చదువుకుంటే కుటుంబంతోపాటు, సమాజం,



తద్వారా దేశమే అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరిలో ఉన్న మహిళా డిగ్రీ కళాశాలలో కోటి రూపాయల ఎస్ డిఎఫ్ నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ చదువు ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమని, కుటుంబాలు బాగుపడాలంటే ప్రతి ఒక్కరు చదువుకోవాలి అన్నారు. ఇంటర్మీడియట్ విద్య జీవితాన్ని మార్చే సమయమని, అందువలన సమయాన్ని వృధా చేసుకోకుండా కష్టపడి చదివి పైకి రావాలని, సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న మహిళలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థినిలు చదవాలన్నారు. రామగిరి మహిళా డిగ్రీ కళాశాలను దశలవారీగా అంచలంచలుగా అభివృద్ధి చేస్తున్నామని, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. నిర్మాణంలో ఉన్న మరో నూతన బ్లాక్ ను త్వరలోనే ప్రారంభిస్తామని ,అంతేకాక బయోటెక్నాలజీ ల్యాబ్ ను పూర్తి చేయిస్తామని తెలిపారు. విద్యార్థినిలు సెల్ ఫోన్ ను తక్కువగా వాడాలని, సెల్ఫోన్ తో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా జూనియర్ కళాశాలను బాగా అభివృద్ధి చేయడం జరిగిందని, 400 నుండి 3000 వరకు విద్యార్థుల సంఖ్యను పెంచడం జరిగిందని, అలాగే మహిళా డిగ్రీ కళాశాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఈ సంవత్సరం స్టేట్ ర్యాంకు సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. , రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటీసీలను మంజూరు చేసిందని, నల్గొండ ఏ టి సి ని త్వరలోనే ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించేందుకు విద్య చాలా ముఖ్యమన్నారు. అందువల్ల విద్యార్థినీలు బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులు ఎన్నో కష్టాలకు ఓర్చి పిల్లలను చదివిస్తారని, అందువల్ల కష్టపడి చడవాలన్నారు. ప్రభుత్వం కల్పించే ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రిన్సిపల్ శ్రీనివాసరాజు మాట్లాడగా,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్,ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు. అనంతరం మంత్రి ఎస్ ఎల్ బిసి కాలని ప్రభుత్వ మెడికల్ కళాశాల పక్కన మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే పెట్రోల్ పంపు, రెస్టారెంట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. కాగా 381 సర్వే నంబర్ లో పెట్రోల్ పంపు, రెస్టారెంట్ మహిళా సమాఖ్యల ద్వారా నిర్వహించేందుకుగాను రెండు ఎకరాల స్థలాన్ని సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్ ఎల్ బి సి బత్తాయి మార్కెట్లో నిర్మాణంలో ఉన్న తాగునీటి వాటర్ ట్యాంక్ ను తనిఖీ చేశారు .వాటర్ ట్యాంకు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.డిఆర్డిఓ శేఖర్ రెడ్డితో పాటు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకానికి నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకోవాలి

## -కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అబ్బాస్ బేగ్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నిరుద్యోగులు యువకులు వినియోగించుకోని ఉపాధి పొందాలని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అబ్బాస్ బేగ్ అన్నారు. నిన్న మీడియాతో అయన మాట్లాడుతూ వ్యవసాయ పశుపోషణ ఇతర స్వయం ఉపాధి రంగాలలో ప్రభుత్వం లక్ష నుంచి నాలుగు లక్షల వరకు సబ్సిడీలతో కూడిన రుణాలు అందిస్తుందని ఏప్రిల్ 4 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఆధార్ కార్డు కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు బ్యాంకు పాస్ బుక్ పాన్ కార్డు పాస్ ఫోటో ఫోన్ నెంబర్ తప్పనిసరిగా కావాలన్నారు.ఇట్టి అవకాశాన్ని ఖమ్మం నగరంలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# ధాన్యం కొనుగోలుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రబీ మార్కెటింగ్ సీజన్ లో ఖమ్మం జిల్లాలో రైతులు పండించిన ధాన్యం మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డితో కలిసి 2024-25 రబీధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గత ఖరీఫ్ సీజన్ లో ఖమ్మం జిల్లాలో విజయవంతంగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు.ప్రస్తుత అంచనా ప్రకారం రబీ సీజన్ కు సంబంధించి లక్షా 85 వేల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం 73 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం మొత్తం 2 లక్షల 58 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయబోతున్నామని అన్నారు.గత సీజన్ లో ధాన్యం రవాణా అంశంలో ఎక్కడైనా చిన్న, చిన్న ఇబ్బందులు వస్తే వాటిని పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 344 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రైతులకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ఉండాలని కలెక్టర్ తెలిపారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. దాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. లేకుండా క్రమ పద్ధతిలో ధాన్యం తీసుకుని వచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.

# వచ్చేనెల 8 నుండి సప్త జ్యోతిర్లింగల సందర్శన యాత్ర







## ప్రత్యేక టూరిస్ట్ ప్యాకేజీ తో భారత్ గౌరవ్ యాత్ర.

## ఐ ఆర్ సి టి సి మార్కెటింగ్ ఇంచార్జ్ నరేష్ బాబు ఓర్సు.

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

భారత దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో ఐఆర్సిటిసి సప్త జ్యోతిర్లింగ సందర్శన యాత్ర ఈనెల ఏప్రిల్ 8 నుండి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమవుతుందని ఐ ఆర్ సి టి సి మార్కెటింగ్ ఇంచార్జ్ నరేష్ బాబు ఓర్సు తెలిపారు. గురువారం స్థానిక రైల్వే స్టేషన్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏడు (07) జ్యోతిర్లింగ దర్శన యాత్ర సికింద్రాబాద్ ఐఆర్సిటిసి ప్రత్యేక టూరిస్ట్ ప్యాకేజీ తో భారత్ గౌరవ్ ప్రత్యేక టూరిస్ట్ రైలు ప్రారంభించామన్నారు. ఏప్రిల్ 08న ఐ ఆర్ సి టి సి సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్ర సికింద్రాబాద్, మీదుగా ఉజ్జయిని కెళ్తుం దన్నారు. ఏడు జ్యోతిర్లింగాల దర్శనాలు ఉంటాయని ఉజ్జయినిమహా కాళేశ్వర్, ద్వారకా నాగేశ్వర్, సోమనాథ్, భీమశంకర్, త్రయంబకేశ్వర్, గృశ్నేశ్వర్, జ్యోతిర్లింగాలను సందర్శన అనంతరం తిరిగి ఏప్రిల్ 18 కి తిరుగు ప్రయాణం అవుతుందన్నారు. ఈ యాత్రలో అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందించడంతోపాటు హొటల్ గదులలో బస ఏర్పాట్లు ఉంటాయని, ట్రావెల్ ఇన్సూరెన్స్ కూడా ఉంటుందన్నారు. ప్రతి కోచ్ లో సెక్యూరిటీ గార్డ్, టూర్ ఎస్కార్ట్ ఏర్పాటు చేయబడింది అన్నారు. (కన్ఫామ్ బెర్తులతో), నాన్ ఏసి స్లీపర్ టికెట్ ధర 20,980, 3ఏసి 33,735, టు ఏసి 44,375 ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సదా అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇతర వివరములకు %×=ఋఋూఖ=×ూవీ.ఋూవీ% గాని లేదా 9701360701, 9281030711, 9281030740, 8287932228ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని ఆయన సూచించారు.

# విద్యారంగానికి 30% నిధులను కేటాయించాలి




**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ గాంధీ సెంటర్లో బడ్జెట్ పేపర్లను దగనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ మాట్లాడుతూ నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 7.51 శాతం నిధులను విద్యారంగానికి కేటాయించారని తెలిపారు. విద్యారంగానికి ఈ యొక్క బడ్జెట్ సరిపోదని తెలిపారు, గత ఐదు సంవత్సరాలుగా దాదాపు 8300 కోట్ల రూపాయలు మరియు పెండింగ్ బిల్లులు ఉన్నాయని, వారు అన్నారు. ప్రస్తుతం కేటాయించిన బడ్జెట్ లో విద్యారంగానికి అన్యాయం జరిగిందని, రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధి కావాలంటే 30% బడ్జెట్ ను కేటాయించి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి రమేష్, రవి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు పరీక్ష ప్యాడులా పంపిణీ...

**ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి...**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం... బుధవారం రోజున వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ సూచన మేరకు సాయిలక్ష్మి శ్రీనివాస్ సహకారంతో రాజమాత ఫౌండేషన్ సౌజన్యంతో బచ్చన్నపేట మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి (ప్యాడ్,నాలుగు పెన్నులు ,పెన్సిల్,ఎరేసర్, స్కేల్ ,జామెట్రీ బాక్స్) బచ్చన్నపెట మోడల్ స్కూల్, బచ్చాన్నపేట హై స్కూల్, కట్కూర్, కోడ్వటూర్, కేసిరెడ్డిపల్లి, నారాయణపూర్, ఇటికలపల్లి, కొన్నే, సల్వాపూర్, కస్తూరిబా స్కూల్, అన్ని హై స్కూల్ లలో... అందజేశారు. ఈకార్యక్రమంలో వాస్విక్ ఫౌండేషన్ వైస్ చైర్మెన్ నూకల భాస్కర్ రెడ్డి... మాట్లాడుతూ విద్యార్థులు అందరు పరీక్షలు మంచిగా రాసి ఉత్తీర్ణత సాధించాలని తెలుపుతూ మీరు చదువుతున్న స్కూల్ కి, మీ తల్లితండ్రులకు ఉపాధ్యాయులకి మంచి పేరు తఉపాధ్యాయులకి... కోరుకుంటూ మీరందరు భావిభారత పౌరులు మీ భవిష్యత్తు భగుండాలని... ఆకాంక్షిస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఎంఈఓ ఇర్రి వెంకటరెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ... పరీక్ష సామాగ్రి అందిస్తున్న వాస్విక్ ఫౌండేషన్ యాజమాన్యానికి మండల విద్యాశాఖ కమిటీ పక్షాన ధన్యవాదాలు అభినందనలు తెలిపారు. అదేవిధంగా కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భారతి దేవి , ఏస్ ఐ హమీద్ రాజమాత ఫౌండేషన్ చైర్మెన్ ఉదయ్ రెడ్డి,మనోజ్ రెడ్డి,ప్రతిక్ ఫౌండేషన్ సభ్యులు రాజేష్, సంతోష్ రెడ్డి, కిరణ్ రెడ్డి , ఎగ్జిక్యూటివ్ మెంబర్ భూపాల్ భూపాల్ రెడ్డి , బోన కొల్లూరు ప్రధానోపాధ్యాయులు శడగొండ నరసింహా రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన గిరి కత్తుల లక్ష్మయ్య, కోలన్ పల్లి గ్రామానికి చెందిన నాగండ్ల వెంకన్న లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరామర్శించి ఇద్దరి కుటుంబాలకు 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ లను పంపిణి చేశారు. ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,పాక్స్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న బిఆర్ఎస్కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షులు దేశ బోయిన ఉపేందర్ కొమ్ము రాజు నేరెళ్ల మహేష్ పులి సోమయ్య పూస కుమార్ నేరెళ్ల రాములు అంజయ్య గ్రామ పార్టీ ముఖ్య నాయకులు వంగాల నర్సయ్య, తోట నర్సింగం, కొమ్ము రాజు, సోమునారీ, యాదగిరి, యోగానందు, వెంకన్న, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాపన్న జిల్లా సాధనకు బహుజనులతో కలిసి కదం తొక్కుతున్న గౌడన్నలు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ పార్టీ గత శాసన సభ ఎన్నికల్లో ఆ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా, వివిధ వేదికల్లో, వివిధ సందర్భాల్లో... నాయకులు ఇచ్చిన హామీ మేరకు జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలనే డిమాండ్ తో... గౌడ్ అన్నలు వివిధ గ్రామాల్లో బహుజనుల తో కలిసి కదం తొక్కుతున్నారు. ఈనెల 21న జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టే ఒక్కరోజు నిరాహార దీక్షకు భారీగా తరలి వచ్చేందుకు గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం చేస్తున్నారు. జిల్లా సాధన సమన్వయ కమిటీ నాయకులు అంబాల నారాయణ గౌడ్, వంగ సదానందం గౌడ్, గౌడ సంఘాల సమన్వయకర్త, సీనియర్ జర్నలిస్ట్ కన్న పరశు రాములు, కార్యనిర్వాహక ప్రతినిధి అంబాల రఘునాథ్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నామాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మెరుగు బాలరాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దూడల సిద్దయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ నల్లగొండ పుష్ప బాలకిషన్ గౌడుల ఆధ్వర్యంలో ముమ్మర జన సమీకరణ జరుగుతున్నది. ప్రస్తుత అధికార పార్టీ కాంగ్రెస్ గత శాసనసభ ఎన్నికల పార్టీ మేనిఫెస్టోలో జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెడతామని... అధికారికంగా ప్రకటించారు.

# ఘనంగా 76వ షరీఫ్ గంధాన్ని తీసుకెళ్తున్న భక్తులు

**డిండి / అక్షిత ప్రతినిధి :**

మండల కేంద్రంలోని శ్రీ హజరత్ కాజా సయ్యద్ షా అమీరుద్దీన్, శ్రీ హజరత్ కాజా సయ్యద్ షా యూసుఫ్ దిన్ 76వ ఉరుసు షరీఫ్ గురువారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా డిండి పట్టణానికి చెందిన బాబా సరిపోద్దిన్ ఇంటి నుండి గంధం బయలుదేరి మహబూబ్ సుహాని దర్గా వద్ద పాతిహాలు నిర్వహించి గంధం దర్గా వద్దకు చేరింది.దర్గా వద్ద స్వామివారికి దట్టీలు మా లీదా పూలు సమర్పించి భక్తులు తమ యొక్క మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం ఇఫ్తార్ విందుతోపాటు భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి నిర్వహించిన కవ్వాలి కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో దర్గా పీఠాధిపతులు శ్రీ హజరత్ కాజా సయ్యద్ షర్ఫుద్దీన్, దర్గా కమిటీ



సభ్యులు సైదులు, నారాయణ, చంద్రయ్య, చాంద్ పాషా, కర్ణాకర్ రెడ్డి, గంగాధర్, బాబా శర్ఫొద్దిన్, మల్లయ్య,వెంకటయ్య, వెంకట్ రెడ్డి , మోహన్లాల్, అహ్మద్, ఇంతియాజ్, అమీం పాల్గొన్నారు.

# భూక్య సురేష్ నాయక్ చొరవతో పాఠశాల విద్యార్థులకు తప్పిన ముప్పు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో గల పిల్లలు ఆటలు ఆడుకునే స్థలంలో విద్యుత్ తీగల గల కరెంటు స్తంభం ప్రమాధకరంగా ఉన్నది. పిల్లలు ఆటలు ఆడుతుండగా కరెంటు ఎర్త్ వస్తుందని అన్నారు. పిల్లలు మూడు సంవత్సరాల నుండి ఎవరు పట్టించుకోక చాల ఇబ్బందికి గురవుతున్నారు. ఈ విషయం ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు భూక్య సురేష్ నాయక్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ ఏఈ తో భూక్యా సురేష్ నాయక్ సంప్రదించగా 200 మీటర్లు సర్వీస్ వైరు కావాలి అని కోరగా వెంటనే స్పందించి సర్వీస్ వైర్ ను తెప్పించి మార్పించారు. ఈ సర్వీస్ వైరుకు ఖర్చుల నిమిత్తం రూ 7 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సురేష్ నాయక్ చిన్నారులను దృష్టి లో పెట్టుకొని పిల్లల ప్రాణాలు ప్రమాదం నుండి కాపాడడానికి తన వంతు సహాయం చేసినారు. ఈ విషయంపై ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఎదులాపురం ప్రజలు భూక్యా సురేష్ నాయక్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణకు ఆమోదం

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ములుగురి సైదులు మాదిగ

**నడిగూడెం,అక్షిత న్యూస్ :**

మంద కృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట పలితంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరిగిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొలుగూరి సైదులు మాదిగ అన్నారు . గురువారం నడిగూడెం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ ల చౌరస్తా వద్ద మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, బాణాసంచా కాల్చి, డప్పు వాయిద్యాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ బిల్లును శాసనసభలో ఆమోదించడం పట్ల తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏపూరి



పర్వతాలు,ఎంఎస్పి మండల అధ్యక్షులు మిట్టగలుపుల మోసే, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్న శ్రీనివాస్, మాదిగ,ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్, వీ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు నూకపంగు గురవయ్య ,లక్ష డబ్బులు వేయి గొంతుల మండల ఇన్చార్జ్ దున్నభిమన్యు మాదిగా బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు ఏసుబాబు, రత్నవరం, వేణుగోపాలపురం, తెల్లబెల్లి,గ్రామ శాఖ అధ్యక్షులు మొలుగూ రి నరసింహారావు, సంపతి లక్ష్మీనారాయణ, చేకురి కృష్ణ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పాతకొట్ల శ్రీను,దున్న రాజు,గద్దుల అశోక్ కుమార్,లంజపల్లి సైదులు, నేలమర్రి శ్యామ్,పాములు ఉపేందర్,కలకొండ నాగరాజు, శ్రీధర్ బన్నీ చరణ్ శ్రీపతి యశ్వంత్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి,ఎంఎస్ఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూర్యాపేటజిల్లాస్థాయిసన్నాక సమావేశానికి బయలుదేరిన కోదాడ పార్టీ నాయకులు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొనుచున్న బి ఆర్ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా స్థాయి సన్నాహక సమావేశానికి కోదాడ మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం ఈరోజు కోదాడ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తెలంగాణ తల్లి విగ్రహం వద్దనుండి బయలుదేరారు.. పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు కార్యక్రమంలో పాల్గొన్నవారు బి.హనుమా నాయక్, కర్ల సుందర్ బాబు, పిట్టల భాగ్యమ్మ, మేదర లలిత,అలవాల వెంకట్, కాసాని మల్లయ్య గౌడ్, చలిగంటి వెంకట్, జానీ ఆర్ట్స్, కర్ల నరసయ్య, కందుల శ్రీకాంత్, గొర్రె రాజేష్, సోమగాని బాలకృష్ణ గౌడ్, గొర్రెముచ్చు రవి, అలవాల రామకృష్ణ, గౌని తిరపయ్య, గౌని సాయి, బానవత్ రమేష్, గోరా మధు వీరన్న తదితరులు పాల్గొన్నారు



# ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మహిళ మృతి...

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**



గురువారం రోజున మధ్యాహ్నం 12:30 నిమిషములకు ఆలింపూర్ గ్రామానికి చెందిన జ్యోతి అంజమ్మ భర్త వీరమల్లయ్య వయస్సు 78 సంవత్సరాలు అనునామే వాళ్ళ ఇంట్లో గల వాటర్ సంపులో మోటర్ ను కరెంటుతో ఆన్ చేయగా... ప్రమాదవశాత్తు కరెంటు వైర్ కాలికి తగిలి అక్కడికక్కడే మృతి చెందింది... మృతురాలికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె కాగా పెద్ద కుమారుడు జ్యోతి బైరయ్య దరఖాస్తు మేరకు... బచ్చన్నపేట ఎస్ఐ హమీద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధం

దుబ్బాక అక్షిత ప్రతినిధి:పదవ తరగతి పరీక్ష సెంటర్లను మండల విద్యాధికారి సత్యనారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలంలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 411 మంది ఉండగా బేగంపేట సెంటర్లో 204 మంది రాయపోల్ సెంటర్లో 207మంది విద్యార్థులు పరీక్షలు రాయడానికి సిద్ధంగా ఉన్నారు. విద్యార్థులకు కావాల్సిన అన్ని వసతులు కల్పించడం జరుగుతుంది. విద్యార్థులు మనోధైర్యాన్ని కోల్పోకుండా ఏమైనా సందేహాలు ఉన్నట్టయితే మీ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని పరీక్షలు బాగా రాసి అమ్మ నాన్నలకి చదివి చెప్పిన గురువులకి పాఠశాలకు మంచి పేరు తెస్తారని ఆశిస్తున్నామని తెలియపరిచారు. పరీక్ష కేంద్రానికి సమయానికి 40 నిమిషాల ముందేఎగ్జామ్ సెంటర్ కి చేరుకోవాలని తెలియపరచారు. వారి వెంట ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మాదిగల ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్

## చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్.

### ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ : బూత్కూరి వెంకటరెడ్డి.



**నడిగూడెం,అక్షిత న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి లు అన్నారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల చిత్రపటాలకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటాన్ని గుర్తించి, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రప్పించిన రోజునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ దేశంలో అన్ని రాష్ట్రాల్లో కంటే ఎస్సీల వర్గీకరణ చేపడతామని మాదిగలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిసారిగా బిల్లు ఆమోదింప చేయటం ఇచ్చిన మాట కట్టుబడి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాదిగల పక్షపాతిగా నిరూపించుకుందాం అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా బీసీల కులగణన చేసి, బీసీల జనాభా మేరకు 42% రిజర్వేషన్లు పెంపుదలకు అసెంబ్లీలో బిల్లు ఆమోదింప హర్షించదగ్గ పరిణామం అని అన్నారు. ఎస్సీల వర్గీకరణ, బీసీల రిజర్వేషన్ పెంపు బిల్లులో అసెంబ్లీలో ఆమోదింపజేసి కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీలు,మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు.రెండు బిల్లులను ఆమోదింప చేయటం పట్ల రాష్ట్ర మంత్రి మండలికి, ఉత్తమ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్ , దేవబత్తిని రమేష్ ప్రసాద్, దున్నా శ్రీనివాస్,బడేటి వెంకటేశ్వర్లు, బాణాల నాగరాజు, గడ్డం మల్లేష్ యాదవ్, గుర్రం నీలిమా గాంధీ,రామిని విజయవర్ధన్ రెడ్డి,గోసుల రాజేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్, నాయకులు పాతకోట్ల నాగేశ్వరరావు, సోమ గాని రవి, గోపాల దాసు గోవిందు, కటికల పుల్లయ్య, వేల్పుల సోమయ్య, నాగిరెడ్డి వీరారెడ్డి, లంజపల్లి సైదులు,నూకపంగు వెంకటేశ్వర్లు, పల్లపు శ్రీనివాస్, గుండు విజయ రామారావు, నలమాధ వీరబాబు,వల్లెపు శ్రీనివాస్, దున్నా రాజు, రెడ్డి సైదులు, మండవ నర్సయ్య, కంభంపాటి శ్రీనివాస్, గుంజా మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం

## -కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు బొబ్బిళ్ళపాటి బాబురావు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం చారిత్రాత్మమని దేశంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు బొబ్బిళ్ళపాటి బాబురావు హర్షం వ్యక్తం చేశారు.ఎస్సీ వర్గీకరణ బిల్లు ఉభయసభల్లో ఏకగ్రీవంగా ఆమోదం పొందడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇతర మంత్రులకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు బొబ్బిళ్ళ పాటి బాబురావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంలో రాహుల్ గాంధీ పాత్ర చాలా గొప్పదన్నారు. దళిత జాతిలో దేవుడిలా నిలిచారని పేర్కొన్నారు.ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీల ఎమ్మెల్యేలు మద్దతు తెలపటం అభినందనీయమని తెలిపారు.వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా మాదిగలు మాదిగ ఉప కులాలు పోరాటం చేస్తున్నారని ఈ పోరాటంలో అనేక కుటుంబాలు త్యాగాలు చేశాయని పేర్కొన్నారు. కొందరు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటంలో కీలకంగా వ్యవహరించాలని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల సంక్షేమం కట్టుబడి ఉందని దేశానికి మొదటి దళిత ముఖ్యమంత్రి అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు.1960 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దామోదర సంజీవయ్య ను సీఎంగా నియమించడం దళితుల అభివృద్ధికి అభ్యున్నతికి కాంగ్రెస్ కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనం చెప్పారు.ఏఐసీసీ అధ్యక్షుడిగా మల్లిఖార్జున కార్గేను నియమించటమే కాంగ్రెస్ దళితుల సంక్షేమానికి ప్రాధాన్య ఇవ్వటం నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు వేల్పుల వెంకటేశ్వర్లు బొబ్బిళ్ళపాటి శ్యామ్ సుధీర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తే లాప్టాప్స్ పంపిణీ చేస్తా,

## ఎంఎస్ఎఫ్ ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్



**చింతపల్లి / అక్షిత ప్రతినిధి :**

చింతపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల హాస్టల్లో దేవరకొండ నియోజకవర్గ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని మీ చదివే రేపటి భావితరాలకు పునాది వేస్తుందని అన్నారు బాగా చదువుకొని మరికొంత మందికి ఇన్స్పిరేషన్ కావాలని నేటి సమాజంలో విద్యాతోనే ఏదైనా సాధించవచ్చు అన్నారు ఇప్పుడున్న పరిస్థితుల్లో చదువుకుంటేనే సమాజంలో గౌరవం మర్యాద వస్తుందని అలాగే సమాజంలో ఏదైనా సాధించగలరని అన్నారు ఆకలి అయినప్పుడు అన్నం ఎంత అవసరమో సమాజంలో విద్యార్థులకు విద్య కూడా అంతా అవసరమని అన్నారు.పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తే, ప్రతి ఒక్కరికి నా వంతుగా లాప్టాప్ లు పంపిణీ చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చింతపల్లి మండల ఉపాధ్యక్షులు నల్ల కాశయ్య, కార్యదర్శి నల్ల అంజయ్య, శివకుమార్,రాజేష్,పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి మంత్రి దామోదర రాజనర్సింహకి ధన్యవాదాలు తెలియజేసిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్

ఖమ్మం /అక్షిత బ్యూరో :

తెలంగాణ అసెంబ్లీ సమావేశ మందిరంలో జరిగిన ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించి ఆమోదం తెలిపిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్యశాఖ మంత్రిదామోదర రాజనర్సింహా పాల్గొని మాట్లాడుతూ గత 30 సంవత్సరాల సుదీర్ఘ మాదిగ మాదిగ ఉప కులాలు ఎస్సీ వర్గీకరణ అమలు కోసం పోరాటం చేసిన ఫలితంగా ఎస్సీ వర్గీకరణ చిరక స్వప్నం నిజమైన రోజు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.విద్యా ఉద్యోగ రాజకీయాలలో మీ వంతు వాటా సాధించుకున్నారని తెలిపారు.మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మంత్రి దామోదర రాజనర్సింహా ఎమ్మెల్యే వేముల వీరేశంని ని కలిసి పూల బొకే ఇచ్చి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ వీరితోపాటు మాదిగ అనుబంధ సంఘాల నాయకులు వినండి పాపయ్యజన్ను కనకరాజు రాజు ముంజగర్ల విజయకుమార్ చింత స్వామి మాదిగ ఉప కులాల నాయకులు తదితరులు ఉన్నారు.





# క్షేత్రస్థాయిలో తాగునీటి సరఫరాకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలి...!

**జిల్లాలో 97 శాతం పన్నుల వసూలు పూర్తి...!!**

**అన్ని ఆసుపత్రుల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐస్ ప్యాక్స్, ఫ్లూయిడ్స్ అందుబాటులో ఉండాలి...!!!**

**వేసవి దృష్ట్యా ప్రణాళికాబద్ధంగా ప్రజలకు తాగునీరు అందించాలి...!!!!**

**మంచి నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి...!!!!!**

**వడదెబ్బకి గురికాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలి...!!!!!**

**జనసంద్రం ఉండే ప్రతి చోట చలివేంద్రం ఏర్పాటు చేయాలి...!!!!!**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!!!**

జనగామ, అక్షత ప్రతినిధి:

క్షేత్రస్థాయిలో తాగునీటి సరఫరాకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రుజ్వాన్ బాషా షేక్ ఎంపిడిఓలు, తహసీల్దార్ లు, ఎంపీఓలు, ఎంఏఓలు, మండల ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ, గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ శాఖల డీఈలు, ఈఈలు, ఏఈలతో వడ దెబ్బ, తాగునీరు, సాగునీరు, ఉపాధి హామీ పనులు, ఎల్ఆర్ఎస్ ప్రక్రియ, ఇందిరమ్మ ఇళ్లు, తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎండల తీవ్రత దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎండలు మొదలైన నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలనే అంశంపై విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లా, మండల స్థాయిలోని ప్రతి కార్యాలయంలో, బస్ స్టాండ్ ల వద్ద, రైల్వే స్టేషన్ పరిధిలో, ఇలా అధిక రద్దీ ఉండే ప్రాంతాల్లో సిబ్బందిని నియమించి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. మండల స్థాయిలో ప్రత్యేక అధికారులు సమన్వయ సమావేశాన్ని నిర్వహించాలని, జిల్లాలో వడగాలులతో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులు ఉదయం 11 గంటల వరకు పూర్తి కావాలన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీకి వంద ఓఆర్ఎస్ ప్యాకెట్ లను పంపించాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతాల్లో ఈ ఓఆర్ఎస్ ప్యాకెట్ లను సరిపడా









అందుబాటులో ఉంచాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, మున్సిపల్, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, వ్యవసాయ కూలీలు, తదితర క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న కూలీలు ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్త వహించాలన్నారు. అన్ని ఆసుపత్రుల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తర్మోమీటర్లు, మందులు, ఫ్లూయిడ్స్, ఐస్ ప్యాక్స్, బీపీ ఆపరేటర్స్, అంబులెన్స్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. చిన్నారులు, గర్భిణీల దృష్ట్యా ప్రతి ఒక్క అంగన్వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు.

**పరిశుభ్రత పాటించాలి**

ప్రతి గ్రామ పంచాయతీ స్థాయిలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే చలివేంద్రాల వద్ద పరిశుభ్రత పాటించాలని, తాగునీరు, గ్లాసులు, కుండలు, వాటిపై ప్లేట్ లు ఉండాలని, అవన్నీ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఎంత మాత్రం కూడా నిర్లక్ష్యం తగదని కలెక్టర్ పేర్కొన్నారు.

**సాగునీటికి సరిపడా నీటిని అందించాలి**

జిల్లాలో ఎక్కడా కూడా నీటి మళ్లింపు లేకుండా చివరి ఆయకట్టు వరకు సాగుకు నీటిని అందించాలన్నారు. మండల స్థాయిలో సమావేశాలను నిర్వహించి, సాగునీటిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి, రోజూ వారీగా నివేదికను సమర్పించాలన్నారు.

ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

తహసీల్దార్ లు, ఎంపీడీఓలు వారి పరిధిలో గల ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియను సజావుగా నిర్వహించి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, దరఖాస్తుదారులు 25 శాతం రాయితీని వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో గల ప్రజాపాలన సేవా కేంద్రాల్లో కూడా ఈ ఎల్ఆర్ఎస్ రుసుమును చెల్లించవచ్చన్నారు.

**ఇందిరమ్మ ఇళ్ల మార్కింగ్ విధానాన్ని సత్వరమే పూర్తిచేయాలి**

మొదటి విడతలో మండలానికి ఒక గ్రామం చొప్పున మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి ఇప్పటి వరకు మార్కింగ్ ఇచ్చిన వాటికి గ్రౌండింగ్ పూర్తి చేయాలని సూచించారు.

**నిరంతరం తాగునీటి సరఫరా అందించాలి**

వేసవి కాలం దృష్ట్యా రూపొందించిన కార్యాచరణ %బని బష్ట్ర బష్ట్ర% ప్రణాళికను అమలు చేయాలని, తాగునీటి సరఫరా నిరంతరం అందించాలని, తాగునీరుకు ఇబ్బంది లేకుండా మరమ్మతులు చేపట్టాలని, తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తాగునీరు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించి, ప్రతి రోజూ ధృవీకరణ నివేదికను ఇవ్వాలని, తాగునీటికి సంబంధించిన ఏడు రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.ఉపాధి హామీ కింద సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలిఏప్రిల్ 1 నుంచి కొత్త సీజన్ ప్రారంభం కానుందని, వంద రోజుల పని దినాలను కూలీలకు ఖచ్చితంగా కల్పించాలని, ఈ నెల చివరి లోగా ఉపాధి హామీ కింద పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలన్నారు. ప్రథమంగా ఉపాధి హామీ కింద సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

**వంద శాతం పన్నులు వసూలు చేయాలి**

జిల్లాలో 97 శాతం పన్నులు వసూలైనట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పన్ను వసూళ్లలో జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ నెల 30 వరకు 100 శాతం వసూళ్లు పూర్తవ్వాలని అధికారులను ఆదేశించారు. దుకాణాలు, హోటళ్ళు, రెస్టారెంట్ ల యజమానులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, లేదంటే చట్ట ప్రకారం చర్యలు చేపట్టి దుకాణాలను మూసివేయాలని పేర్కొన్నారు. సంబంధిత పన్ను వివరాలను రిజిస్టర్ లలో నమోదు చేయాలని సూచించారు. అంతకుముందు హీట్ స్ట్రోక్ పై తీసుకునే జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే హీట్ స్ట్రోక్ కు సంబంధించిన పోస్టర్లను వారు ఆవిష్కరించారు.ఈ సమావేశంలో డిపివో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, గృహ నిర్మాణ శాఖ పీడీ మాత్రు నాయక్, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, ఏసిపిలు భీం శర్మ, నర్సయ్య, ఇతర పోలీసు అధికారులు, సంబంధిత వివిధ శాఖల అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంపీవోలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు సమాచారం సేకరించడమే మీ లక్ష్యం





## సీపీ సన్‌ప్రీత్ సింగ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

చట్టవ్యతిరేక కార్యకలపాలపై ముందస్తు సమాచారాన్ని సేకరించడం స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది ప్రధాన కర్తవ్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. గురువారం వరంగల్ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ విభాగానికి చెందిన అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా పోలీసు అధికారులు నిర్వహిస్తున్న విధుల తీరు తెన్నులపై పోలీస్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడతూ క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే స్పెషల్ బ్రాంచ్ అధికారులు ఖచ్చితమైన సమాచారాన్ని ఖచ్చితమైన సమయానికి అందజేయాలని, స్థానికంగా ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని,రౌడీ షీటర్ల ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీయడం, భూకబ్జా దారులకు పాల్పడే వారి సమాచారాన్ని సేకరించాలని, అధికారులు క్షేత్ర స్థాయిలో ఎక్కువ సమాయాన్ని కేటాయించాలని, భవిష్యత్తులో జరిగే సంఘటనలపై నిఘా వుండాలని. తక్కువ మాట్లాడుతూ ఎక్కువ సమాచారాన్ని సేకరించాలని, పాస్‌పోర్ట్ విచారణ త్వరగా పూర్తి చేయాల్సిన మీ బాధ్యత మీపై వుందని. ముఖ్యంగా నీజాయితీగా పనిచేయాలని, ప్రతిభ కబరిచిన వారికి రివార్డు అందజేయబడుతాయని, వరంగల్ పోలీస్ కమిషనరేట్ కీర్తీ ప్రతిష్టలు స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పైనే అధారపడి వున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపిలు జితేంద్ రెడ్డి, పార్థసారధి, రాజు, గురుస్వామి,శేకర్, సంజీవ్,చంద్రమోహన్, డి.ఏ.ఓ ఇషాక్‌తో పాటు ఎస్.ఐలు, ఏ.ఎస్.ఐలు, హెడ్‌కానిస్టేబుళు ్ళ, కానిస్టేబుళ్ళు పాల్గోన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకంలో నిరుద్యోగ యువతకు చిక్కులు

### రేషన్ కార్డ్ లేకపోవడంతో అర్హత కోల్పోతున్న యువత....

### ప్రభుత్వం తక్షణమే స్పందించి నిబంధనలు మార్చాలి....

### రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రాజీవ్ యువ వికాస్ పథకంలో నిరుద్యోగ యువతకు చిక్కులు



పడుతున్నారు అని రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులకు అవకాశం కల్పించకపోవడంతో 12 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం లేక పెల్లిళ్లు జరిగి వేరుగా నివాసం ఉంటున్న ఎందరో యువకులు ఇంకా తల్లిదండ్రులు రేషన్ కార్డులోనే కొనసాగుతూ వచ్చారు.కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించడంతో నిబంధనలు ప్రకారం పాత రేషన్ కార్డులు డిలీట్ అయితేనే కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకునే పరిస్థితి ఉండడంతో పలువురు యువకులు డిలీట్ ఆప్షన్ ద్వారా పాత రేషన్ కార్డులు డిలీట్ అయ్యారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు యువతకు చేయూతనందించేందుకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తీసుకొని వచ్చింది.ఎంతో ఆశగా శిక్షణతో పాటుగా సబ్సిడీ రుణాలు లభిస్తాయని ఉపాధి పొందవచ్చు అని ఆశతో ఈ పథకాన్ని దరఖాస్తు చేసుకోవడానికి ఈ సేవా సెంటర్లకు వెళ్తే అక్కడ నిర్వాహకులు వివరాలు నమోదు చేసిన క్రమంలో రేషన్ కార్డ్ ఆప్షన్ వచ్చేసరికి ఇంతకుముందు పాత కార్డు డిలీట్ అయిన కారణంగా ఆ నెంబర్ కొడితే దరఖాస్తులు రిజెక్ట్ అవుతున్నాయని చెప్పడంతో యువకలు చాలా మంది నిరుత్సాహ పడుతున్నారు.వెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ప్రియదర్శిని మేడి సూచించారు.

# ఉపాధి హామీ కూలీలు ఎండా కాలంలో జాగ్రత్తలు పాటించాలి

## ఎంపిడిఓ జ్యోతి లక్ష్మి

**శాలిగౌరారం మార్చి 20 అక్షిత న్యూస్ :**

వేసవి కాలం అయిననందున ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ ఉపాధి హామీ కూలీలు కొలతల ప్రకారమే పనులు చేయాలని శాలిగౌరారం ఎంపిడిఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి అన్నారు. గురువారం శాలిగౌరారం మండలం పెర్కకొండారం లో ఉపాధి హామీ పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం లో లబ్దిపొందుతున్న సన్న, చిన్నకారు రైతులు వేసిన మునగ, నిమ్మ తోటలను, ఫారం పాండ్ లను కూడా ఆమె పరిశీలించి సన్న చిన్నకారు రైతులతో మాట్లాడారు..ఈ సందర్భంగా జ్యోతి లక్ష్మి మాట్లాడుతూ కొలతల ప్రకారం పనిచేస్తే 300 రూపాయలు వస్తాయన్నారు. ఎండ ఎక్కువ కాకముందుకే పనులు పూర్తి చేసుకోవాలన్నారు.ఎక్కువ నీరు తాగాలని సూచించారు. ఆమె వెంట ఈసీ విశ్వనాథుల వెంకటాచారి,టెక్నికల్ అసిస్టెంట్ ఎన్.నరేష్, ఎ. సత్యనారాయణ, రవికిరణ్, జి. విక్రమ్, శోభ, పంచాయితీ కార్యదర్శి లక్ష్మారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ఉపేందర్ రైతులు బొబ్బిలి జాన్ తదితరులు ఉన్నారు



# యువత ఉపాధికి రాజీవ్ యువ వికాసం

## సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్

**తిరుమలగిరి,అక్షిత ప్రతినిధి :-**

తిరుమలగిరి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు శుభవార్త చెప్పింది. సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ స్కీం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తుంది. రాజీవ్ యువ వికాసం కింద అర్హులైన వారికి నాలుగు లక్షల రూపాయలు ఇవ్వనుంది ఎస్సీ. ఎస్టి. బిసి. మైనారిటీ వర్గాలకు చెందిన వారు ఈ స్కీం కోసం ఆన్లైన్ ద్వారా మార్చి 17 తారీకు నుండి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు అర్హులైన వారికి 60% నుంచి 80%శాతం సబ్సిడీ వర్తిస్తుంది అని మామిడాల గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాల సమావేశంలో సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ సమావేశంలో మాట్లాడినారు అదేవిధంగా వేసవికాలంలో ఎండ తీవ్రత పైన పరిసరాల పరిశుభ్రత పైన ప్రజలకు కళారూపాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు.. ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల. సిరి పంగి రాధ. నెమ్మాది స్రవంతి. పోతరాజు శిరీష,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈటెల రాజేందర్‌కి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు ఆధ్వర్యంలో గురువారం రోజు మాజీ మంత్రివర్యులు ప్రస్తుత మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా వారిని శామీర్ పేట లోని ఆయన నివాసం లో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది నిండు నూరేళ్ల ప్రజాసేవలో ఉండాలని ప్రజలకు మరింత సేవ కార్యక్రమాలు చేయాలని బేడ బుడగ జంగం జన సంఘం తరఫున వారికి తెలియజేయడం మైనది ఈ కార్యక్రమంలో పాల్గొన్న బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పత్తి భాషా శివ, బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర సెక్రటరీ కళ్లెం ముత్తు ,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు హస్తం దేవుడుకుమార్ ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కత్తెర జంగయ్య, కడమంచి నరేష్ ,శిరిగిరి సిద్ధు ,సిరిగిరి రమేష్, పస్తం మల్లేష్ ,కొండపల్లి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**తిరుమలగిరి,అక్షిత ప్రతినిధి:-**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తెలంగాణ శాసనసభ ఏకగ్రీవ ఆమోదం తెలిపి వర్గీకరణ విజయం సాధించినందుకు తిరుమలగిరి మండల కేంద్రంలోని పూలే అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో గురు వారం నాడు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మహాజన సోషలిస్టు పార్ట ఉమ్మడి నల్గొండ జిల్లా కో-ఆర్డినేటర్ కందుకూరిసోమన్న మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమం ఇది మూడు దశాబ్దాల పోరాటమని కేవలం ఈ పోరాటాన్ని నడిపిన ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపకలి అధ్యక్షులు మందకృష్ణ మాది అలుపెరగని రాజీలేని పోరాటం ద్వారా మాత్రమే వర్గీకరణ సాధ్య మైనదని తెలిపారు.ఎస్సీలోని ఉపకులాలకు జనాభా నిష్పత్తి సామాజిక వెనుక బాటితనం ప్రకారంగా విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ అవకాశాలతో అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరగాలని జరిగిన ఎమ్మార్పీఎస్ పోరాటంలో ఎంతోమంది మాదిగ అమరవీరులు ఈ మూడు దశాబ్దాల పోరాటంలో తమ విలువైన ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.

# ఒకే దేశం.. ఒకే ఎన్నిక’పై విస్తృత ప్రచారం

**కొమురవెల్లి అక్షితన్యూస్:**



కేంద్ర ప్రభుత్వం ‘ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానాన్ని అమలు చేసేందుకు బిల్లు రూపొందించిందని ఈ బిల్లు వల్ల దేశ ప్రగతికి కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం ‘ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానాన్ని అమలు చేసేందుకు బిల్లు రూపొందించింది. ఈ బిల్లు వల్ల దేశ ప్రగతికి కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు బుర్గోజు నాగరాజు మరియు కొమురవెల్లి మండల కమిటీ కన్వీనర్ జనగం తిరుపతి గౌడ్ కోరడం జరిగింది.మండల కేంద్రం లో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు బెజడి బీరప్ప మరియు అసెంబ్లీ కన్వీనర్ దండాల లక్ష్మారెడ్డి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరువురు మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు వేర్వేరుగా జరుగడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఆర్థికంగా కూడా దేశ ప్రగతి కుంటుపడుతుందన్నారు. కార్యకర్తలు ఈ బిల్లు ప్రాముఖ్యతను పోలింగ్ బూత్ ల వారీగా ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రణాళికలను రూపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ ఆకుల పాండు, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, బిక్షపతిరెడ్డి, సిద్దిపేట జిల్లా గీత సేల్ కన్వీనర్ గనబోయిన శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కనకయ్య,ఉపాధ్యక్షులు బ్రాహ్మణపల్లిబాబు, ఈగ కనకయ్య, యువ మోర్చా అధ్యక్షుడు సనది కరుణాకర్, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖజానా శాఖ ఉద్యోగుల పనిభారం ఒత్తిళ్లపై డిడిని కలిసిన టీఎన్జీవో నేతలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖజానా కార్యాలయం లో పనిచేస్తున్న ఉద్యోగులపై ఉన్న పని ఒత్తిడి ఎస్టిఓ ల వేధింపులపై ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ నరసింహమ్ తో టీఎన్జీఓ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు కొణిదెన శ్రీనివాసరావు ట్రెజరర్ వల్లపు వెంకన్న అసోసియేట్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ ఉపాధ్యక్షులు యర్ర రమేష్ కరణ్ సింగ్ జాయింట్ సెక్రెటరీ భూసా చంద్ర శేఖర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ పబ్లిసిటీ సెక్రెటరీ యర్రమల శ్రీనివాస రావు జిల్లా కార్యవర్గ సభ్యులు అస్లాం రవిచంద్ర కంచి శ్రీనివాస్ ప్రసన్న కుమార్ పృధ్వీ వైరా యూనిట్ అధ్యక్షులు ప్రవీణ్ తదిత రులు ఏప్రియల్ మొదటి నుండి అందరికి సమాన పనిభారం ఉం డేలా ఆఫీస్ ఆర్డర్స్ తయారుచేస్తామని టీఎన్జీఓ ఉద్యోగులపై వేధింపులు మా దృష్టికి వస్తే వెంటనే పరిష్కరిస్తామని డీడీ హామీ ఇచ్చారు.

# మృతురాలికి నివాళులర్పించిన మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిది**

మండలంలోని జయరామ్ తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బానోత్ రవి నానమ్మ భానోత్ బికి అనారోగ్యంతో మరణించగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య, మండల నాయకులు వెంకన్న, తండాల యాకయ్య, భూక్యా రామదాసు, బాదావత్ సోమన్న, లక్ష్మణ్, సన్నూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు గడ్డమీద శ్రీకాంత్, బాదావత్ లక్పతి, గుగులోత్ రమేష్ , శేఖర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

